




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 07 శుక్రవారం | ఫిబ్రవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 143

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







# గీత దాటితే..వాత!

- సీక్రెట్ మీటింగ్ పెట్టిన ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక
- అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించడం తగదు
- సమస్యలుంటే..చర్చిద్దాం..రండీ.. పార్టీ వేదికలపై మాట్లాడాలి
- నాతో చెప్పండి..లేదా మంత్రుల దృష్టికి తెండి..టీపీసీసీ నేత మాట్లాడండి
- ఎవరికీ చెప్పడం ఇష్టం లేకపోతే..రాహుల్ దృష్టికి వెళ్లండి
- మంత్రులు ఎమ్మెల్యేలకు ప్రాధాన్యతనివ్వాలి..వారి సమస్యలు వినాలి
- బీసీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న దృష్ట్యా బీసీ లీడర్లను ప్రోత్సహించాలి
- కులగణన,ఎస్సీ వర్గీకరణపై మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చేలా కష్టపడాలి

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,మంత్రులు ఎక్కడ బడితే అక్కడ, పార్టీ అనుమతి లేకుండా,తనతో చెప్పకుండా ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోనేది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించినట్లు వినికిడి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ సమావేశమై మాట్లాడుతూ పార్టీని ధిక్కరించినా, గీత దాటినా చర్యలు తప్పవని ఆయన కాస్తంత కఠినంగానే హెచ్చరికలు జారీ చేసినట్లు వినిపిస్తోంది. ప్రత్యేకంగా మీటింగ్స్ పెట్టడమో...మీడియాలో మాట్లాడడమో చేస్తే సహించేది లేదు. ఎవరైనా సరే పార్టీ వేదికలపైనే మాట్లాడాలి. సమస్యలుంటే నాకు లేదా మంత్రులకు చెప్పండి. లేకపోతే నేరుగా రాహుల్ గాంధీని కలిసి చెప్పుకోండి. అంతే కానీ రహస్య సమావేశాలంటూ ఇష్టమొచ్చినట్లు సమావేశమైతే సహించేది లేదని సీఎం హెచ్చరించారు. ప్రభుత్వ పథకాల ప్రచారంలో చొరవ కనిపించడం లేదు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన దాఖలాలు లేవు..అలాగే

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% సీట్లు ఇస్తాం

హైదరాబాద్-నవభూమిబ్యూరో

స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సీఎల్పీ



2

# ఐక్యతతోనే ఉన్నాం

- మంత్రులు,ఎమ్మెల్యేల మధ్య విభేదాల్లేవు
- ఎమ్మెల్యేలు ఢిన్నర్ పార్టీలు పెట్టుకుంటే తప్పేంటీ?
- కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి
- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

ఫిబ్రవరి నెలలో సూర్యపేట, మెదక్‌లో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బహిరంగ సభలకు అధిష్టానం నేతలను ఆహ్వానించేందుకే ఢిల్లీ వెళు_న్నామన్నారు. ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవడంలో తప్పేమీ లేదని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మాట్లాడారు. సీఎల్పీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు తమ అభిప్రాయం తెలిపారన్నారు. ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించు కోవడం తప్పేమీ లేదంటూ ఇటీవల పలువురు ఎమ్మెల్యే భేటీపై స్పందించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని మండిపడ్డారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించినట్లు చెప్పారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నామని

# తెలంగాణకు కేంద్ర నిధులు

- ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి పథకం'కింద తెలంగాణకు రూ.176.5 కోట్ల విడుదల
- తెలంగాణకు జాతీయ రోడ్డు రవాణా శాఖ అదనపు ప్రోత్సాహక సహాయం
- ఈ పథకం ద్వారా మైల్ స్టోన్ 1లో రూ.51.5 కోట్లు ,
- మైల్ స్టోన్ 2లో రూ.125 కోట్లకు అర్హత

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు గుడ్ న్యూస్ అందించింది. జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి పథకం'కింద తెలంగాణకు రూ.176.5 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద నిర్దేశించిన మైలురాయిని సాధించినందుకు రాష్ట్రాలు ప్రోత్సాహక మొత్తాన్ని పొందేందుకు అర్హులు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ రోడ్డు రవాణా శాఖ అదనపు ప్రోత్సాహక సహాయం అందించింది. తెలంగాణ ఈ పథకం ద్వారా మైల్ స్టోన్ 1లో రూ.51.5 కోట్లు , మైల్ స్టోన్ 2లో రూ.125 కోట్లకు అర్హత పొందింది. అంతే కాకుండా.. మోటార్ వెహికల్ ట్యాక్స్ కన్సెషన్ పథకం కింద తెలంగాణ రూ.50 కోట్లు అర్హత సాధించింది. మైల్ స్టోన్ -2 కింద రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలు పైబడిన రవాణా వాహనాలను తొలగించేందు కు స్క్రాపింగ్ ప్రణాళికను పంపించింది. ఈ స్క్రాపింగ్ పథకంతో మరో రూ.75 కోట్లు అర్హత సాధించింది. రాష్ట్రంలోని మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రాధాన్యతగా తీసుకుని పని చేయడం ద్వారా తెలంగాణ రూ.31.5 కోట్లు అర్హత

# జగన్ టీంలోకి కొత్త వ్యూహకర్త!

- వచ్చే నాలుగున్నరేళ్లల్లో పార్టీని పతిష్టపర్చే యోచనలో జగన్
- వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు వ్యూహాలను సిద్ధం చేస్తున్న వైసీపీ
- సలహాలు,సంప్రదింపులకు కొత్త వ్యూహకర్తను నియమించిన పార్టీ
- పీకే టీం సభ్యుడైన శంతనుకు బాధ్యతల అప్పగింత

2

అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీ రాజకీయాల్లో కీలక సమీకరణాలు మారుతున్నాయి. కూటమి పార్టీలు జగన్ లక్ష్యంగా కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. అటు జగన్ సైతం కూటమి పైన పోరాటానికి సిద్దం అవుతున్నారు. క్షేత్ర స్థాయి పరిస్థితులు.. రాజకీయ నిర్ణయాల పైన తాజాగా ఢిల్లీ కేంద్రంగా ప్రశాంత్ కిశోర్ తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. కీలక అంశాలు చర్చించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ కోసం పని చేసిన షోటైం కన్సెల్టెన్సీ సేవలను కొనసాగిస్తున్నారు. అయితే, అనూహ్యంగా ఈ టీంలో పని చేసిన కీలక కన్సెల్టెంట్ ఇప్పుడు జగన్ కోసం పని చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. మారుతున్న లెక్కలు 2019 ఎన్నికల్లో జగన్ కోసం ప్రశాంత్ కిశోర్ సారథ్యంలో ఐప్యాక్ టీం రాజకీయ వ్యూహాల్లో సేవలు అందించింది. ఆ ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన జగన్ అధికారం చేపట్టారు. ప్రభుత్వ ఏర్పాటు తరువాత కొంత కాలానికి ప్రశాంత్ కిశోర్ ఇతర రాష్ట్రాల పైన ఫోకస్ చేసారు. రాజకీయ వ్యూహకర్త సేవలకు దూరం అయ్యారు. ప్రశాంత్ కిశోర్ తో కలిసి

# తల్లికి వందనం అమలు

- తల్లికి వందనం, రైతు భరోసాపై చంద్రబాబు ఆదేశాలు..!!
- సంక్షేమ పథకాలు.. ఎన్నికల హామీల అమలుపైనా సుదీర్ఘంగా చర్చ
- పథకాల అమలు కోసం క్యాలెండర్ ఖరారుపైన ఒక అంచనా
- అన్నదాత సుఖీభవ పథకంపైన కీలకమైన సూచనలు

2



అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీ మంత్రివర్గ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సంక్షేమ పథకాలు.. ఎన్నికల హామీల అమలు పైనా సుదీర్ఘంగా చర్చించారు. పథకాల అమలు కోసం క్యాలెండర్ ఖరారు పైన ఒక అంచనాకు వచ్చారు. అన్నదాత సుఖీభవ పథకం పైన మంత్రులకు చంద్రబాబు కీలక సూచనలు చేసారు. ఇక, మధ్యాహ్న భోజనంలో మార్పులకు నిర్ణయించారు. మద్యం వ్యాపారుల మార్జిన్ పెంపుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. పథకాల పై చర్చ ఏపీ మంత్రివర్గ సమావేశం లో సంక్షేమ పథకాల అమలు పైన కీలక చర్చ జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేయా లని నిర్ణయించారు. రాష్ట్రం లో ఆర్థిక పరిస్థితి పైన మంత్రివర్గంలో వివరించారు. జూన్ నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుండటం తో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ విద్యార్థికి అమలయ్యేలా తల్లుల ఖాతాల్లో రూ 15 వేల జమ దిశగా పథకం అమలు చేయాలని డిసైడ్ అయ్యారు. అన్నదాత సుఖీభవ గా అమలు చేయనున్న రైతు భరోసా పై మంత్రులకు చంద్రబాబు కీలక ఆదేశాలు ఇచ్చారు. రైతుల పథకం అమలు కోసం విధి విధానాల ఖరారు పైన మంత్రులు ఫోకస్ చేయాలని నిర్దేశించారు. ఏప్రిల్ నుంచి మత్స్యకార పథకం అమలు చేయాలని

# మంత్రులకు ర్యాంకులు

- మంత్రి ఎన్‌ఎండి ఫరూఖ్‌కు ప్రథమ ర్యాంకు
- 2,3స్థానాల్లో కందుల దుర్గేష్,కొండపల్లి శ్రీనివాస్
- ఏడో స్థానంలో చంద్రబాబు,9లో లోకేశ్
- డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు 11స్థానం
- పనితీరు ఆధారంగా ర్యాంకులిచ్చినట్లు సీఎం వెల్లడి



అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీ మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ర్యాంకులు ప్రకటించారు. ఫైళ్ల క్రియరెన్స్ ను ప్రధాన ప్రాతిపదికగా తీసుకుని.. మంత్రుల పనితీరు ఆధారంగా ఈ రియకులను ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ ర్యాంకుల్లో సీఎం చంద్రబాబు సైతం ఉండగా.. ఆయనకు 6వ స్థానం దక్కింది. అలానే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 10వ స్థానం.. మంత్రి నారా లోకేశ్ 8వ స్థానం దక్కించుకున్నారు. ఇక ఈ ర్యాంకింగ్స్‌లో మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ తొలి స్థానం సంపాదించుకున్నారు. 2వ స్థానంలో కందుల దుర్గేశ్, 3వ స్థానంలో కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు. ఈ జాబితాలో మంత్రి వాసంశెట్టి సుభాష్ చివరిస్థానంలో నిలిచారు. ర్యాంకుల వారీగా మంత్రుల లిస్ట్.. మొదటి స్థానం - ఎన్ఎండీ ఫరూఖ్ రెండవ స్థానం - కందుల దుర్గేశ్ మూడవ స్థానం - కొండపల్లి శ్రీనివాస్ 4వ స్థానం - నాదెండ్ల మనోహర్ 5వ స్థానం - డోలా బాలవీరాంజనేయస్వామి 6వ స్థానం - సీఎం చంద్రబాబు 7వ స్థానం - సత్యకుమార్ 8వ స్థానం - నారా లోకేశ్ 9వ స్థానం - బీసీ జనార్ధన్‌రెడ్డి 10వ స్థానం - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 11వ స్థానం - సవిత 12వ స్థానం - కొల్లు రవీంద్ర 13వ స్థానం - గొట్టిపాటి రవికుమార్ 14వ స్థానం - నారాయణ 15వ స్థానం - టీజీ భరత్ 16వ స్థానం - ఆనం రామనారాయణరెడ్డి 17వ స్థానం - అచ్చెన్నాయుడు 18వ స్థానం - రాంప్రసాద్‌రెడ్డి 19వ స్థానం - గుమ్మడి సంధ్యారాణి 20వ స్థానం - వంగలపూడి అనిత 21వ స్థానం - అనగాని సత్యప్రసాద్ 22వ స్థానం - నిమ్మల రామానాయుడు 23వ స్థానం - కొలుసు పార్థసారథి 24వ స్థానం - పయ్యావుల కేశవ్ 25వ స్థానం - వాసంశెట్టి సుభాష్

# మగాళ్లకూ డ్వాక్రా సంఘాలు

- రుణాలు, అర్హతలపై మార్గదర్శక సూత్రాలపై కరసత్తు
- ఏప్రిల్‌లో విజయవాడ,విశాఖలలో ప్రారంభం
- తొలివిడత దాదాపు వెయ్యి సంఘాల ఏర్పాటు లక్ష్యం
- 25 నగరాల్లో అమలు చేసేందుకు ఏర్పాట్లు
- పురుషులు తమ స్వయం ఉపాధి పొందేలా రూపకల్పన

2



అమరావతి-నవభూమిబ్యూరో

డ్వాక్రా సంఘాలు ఇప్పటి వరకు మహిళలకే పరిమితం. ఇక నుంచి పురుషులకు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు అవుతున్నాయి. మహిళా సంఘాలకు ఇచ్చిన విధంగానే ఆర్థిక ప్రోత్సాహకాలు ఇచ్చేలా విధి విధానాలు ఖరారు చేస్తున్నారు. పొదుపు సంఘాల వారీగా పురుషులు తమ స్వయం ఉపాధి పొందేలా ఈ నిర్ణయం రూపకల్పన చేసారు. రాష్ట్రంలో విజయవాడ - విశాఖలో ఏప్రిల్ లో ఈ పురుష డ్వాక్రా సంఘాలను ప్రారంభించనున్నారు. ఇప్పటికే వెయ్యి సంఘాలు ఏర్పాటు దిశగా రంగం సిద్దమైంది. 25 నగరాల్లో అమలు జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ 2.0 కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 25నగరాల్లో పురుషులతో పొదుపు సంఘాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో తొలి విడతలో భాగంగా ఏపీలో విజయవాడ, విశాఖపట్టణంలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేయనున్నారు. వచ్చే ఏప్రిల్ లో వీటిని ప్రారంభించేలా ముహూర్తం ఫిక్స్ చేసారు. ఈ సంఘాల ద్వారా మహిళలతో అమ లు చేసిన విధంగానే పురుషుల్లో పొదుపు అలవాటు చేయించాలన్న ఉద్దేశంతో పొదుపు సంఘాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అసంఘటిత కార్మికుల ఆర్థిక, సామాజికాభివృద్ధి కోసం వీటిని రూపొందిస్తున్నారు. సంఘాలుగా ఏర్పడిన వారికి బ్యాంకుల నుంచి రుణాలిప్పించి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు కేంద్రం ఈ కార్యక్రమాన్ని అమలు చేయనుంది. అర్హతలు ఖరారు ఈ సంఘాల ఏర్పాటులో భవన నిర్మాణ పనులపై ఆధారపడే కార్మికులు, జొమాటో వంటి సంస్థల తరపున ఆహారం, కూరగాయలు, నిత్యావసర సరఫరా చేసే గిగ్ కార్మికులు, ఆటో, రిక్షా, తోపుడు బళ్ల కార్మి కులు, వృద్ధులు, పిల్లల సంరక్షణ కేంద్రాల్లో, ఇళ్లలో పనిచేసేవారు. వీధుల్లో చెత్త సేక రించే కార్మికులు పురుషుల పొదుపు సంఘాల్లో చేరేందుకు అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది. ఒక్కో సంఘానికి గరిష్ఠంగా ఐదుగురు సభ్యులు ఉంటారు. ప్రతీనెలా ఒక్కో సభ్యుడు కనిష్ఠంగా రూ.100 చొప్పున పొదుపు చేయాల్సి ఉంటుంది. మూడు నెలల తరువాత పొదుపు మొత్తంపై ఆరు రెట్లు లేదా రూ. 1.50 లక్షల రుణాన్ని బ్యాంకుల ద్వారా అందిస్తారు. సభ్యులు సకాలంలో బ్యాంకు రుణం తిరిగి చెల్లించడం ద్వారా అదనపు రుణాన్ని కూడా పొందేలా ప్రభుత్వం పర్యవేక్షిస్తుంది. దశల వారీగా ఏపీలో దశల వారిగా ఈ కార్యక్రమాన్ని విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం

# పరిశ్రమలకు విద్యుత్ రాయితీలు

- అమరావతిలో మానవ వనరుల కేంద్రం
- ఎస్సీ,ఎస్టీ,బీసీ,మహిళా పారిశ్రామిక వేత్తలను ఆదుకునేలా
- ఎంఎస్ఎంఈ విధానంలో మార్పులకు ఆమోదం
- ఆమోదం తెలిపాం. తిరుమలలోని లడ్డూ తయారీ పోటులో
- 15 మంది సూపర్ వైజర్ల నియామకానికి ఆమోదం
- మంత్రివర్గ సమావేశం వివరాలను వెల్లడించిన మంత్రి పార్ధసారథి

2



అమరావతి-నవభూమిబ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు తెలిపారు. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కెపాసిటీ బిల్డింగ్-2025కి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. గతంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ఉండేదని, ఇప్పుడు కేంద్రం పాలసీలకు తగినట్టు ఏపీ రాజధాని అమరావతిలో అలాంటి సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా పారిశ్రామిక వేత్తలను ఆదుకునేలా ఎంఎస్ఎంఈ విధానంలో మార్పులకు ఆమోదం లభించిందని తెలిపారు. విద్యుత్ సహా పలు విభాగాల్లో ఇండస్ట్రియల్ పార్కులకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదించినట్టు వివరించారు. "కోరమాండల్ సంస్థ కోరిన రాయితీ అంశానికి ఆమోదం తెలిపాం. తిరుమలలోని లడ్డూ తయారీ పోటులో 15 మంది సూపర్ వైజర్ల నియామకానికి ఆమోదం లభించింది. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని రైతులకు పరిహారంపైనా నిర్ణయం



# వేసవి సీజన్‌లో కూడా 24 గంటలూ కరెంట్ సరఫరా

**హైదరాబాద్-నవభూమి:** వేసవి సీజన్‌లో ప్రజలకు 24 గంటలు నిరంతరంగా నాణ్యమైన కరెంటు సరఫరా చేసేందుకు ముందుస్తుగా పకడ్బందీ, ప్రణాళికాబద్ధంగా చర్యలకు సన్నద్ధమవుతున్నామని తుక్కుగూడ విద్యుత్ ఏడీఈ శంకర్ అన్నారు. ఒక్క క్షణం పాటు విద్యుత్ పంపిణీ లోపాలు, అంతరాయం లేకుండా వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా తమ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇతర సీజన్ల కంటే వేసవిలో ఒక్కసారిగా వాతావరణం మార్పు, ఎండల తీవ్రత పెరగడం, సుమారు 30శాతం కరెంట్ అధికంగా ప్రజలు వినియోగిస్తారన్నారు. ఇళ్లు, ఆఫీసుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల ఇతరత్రా వాడకం తీవ్రత పెరుగుతోందన్నారు. వేసవి సీజన్‌లో కరెంట్ పంపిణీకి సంబంధించి ఎలాంటి డోకా ఉండదని తెలిపారు. ఈ దిశగా కరెంట్ డిమాండుకు తగ్గట్టుగా విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచేందుకు తన పరిధిలో చర్యలు చేపట్టామన్నారు. తుక్కుగూడ సెక్షన్లలో కరెంట్ తాకిడి తీవ్రతను తట్టుకునేందుకు అదనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆయా చోట్ల బిగిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించగా మంజూరు లభించిందని పేర్కొన్నారు. ప్రాంతాలను గుర్తించామని, త్వరలో వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవికాలం ముగిసే వరకూ 24 గంటల పాటు తమ సిబ్బంది విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. సమస్యాత్మక బస్తీలు, కాలనీల్లో కరెంట్ సమస్యల గురించి ఫిర్యాదులు రాగానే సిబ్బంది అక్కడకు వెళ్లి మరమ్మతుల ద్వారా కరెంట్ సరఫరాను పునరుద్ధరిస్తున్నామన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ సమావేశానికి ఆ ఎమ్మెల్యేలు డుమ్మా.. కారణం అదేనా..!?



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగుతున్న సీఎల్పీ సమావేశం కొనసాగుతోంది. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో సమావేశం జరుగుతుండగా.. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యచరణపై చర్చిస్తున్నారు. సమావేశానికి 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ రెండు కూడా చారిత్రాత్మక నిర్ణయాలని.. వాటని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ ఆదేశించారు. అంరెండు భారీ బహిరంగ సభలు పెట్టాలని నిర్ణయించారు. ఉత్తర తెలంగాణలో బీసీ కులగణన సభ, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎస్సీ వర్గీకరణ సభలకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సభలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నారు.

కాగా, ఈ సమావేశానికి పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. సీఎల్పీ సమావేశానికి రావాలని ఆహ్వానం పంపినా.. వారు వెళ్లలేదు. చివరి నిమిషంలో సీఎల్పీ మీటింగ్‌కు గైర్హాజరయ్యారు. ఫిరాయింపుల కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది. రెండ్రోజుల క్రితం అసెంబ్లీ కార్యదర్శి వారికి నోటీసులు కూడా జారి చేశారు. ఈ నేపథ్యంలో సీఎల్పీ సమావేశానికి హాజరైతే చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుందని చివరి నిమిషంలో గైర్హాజరైనట్లు తెలుస్తోంది. ఈ మీటింగ్‌కు అటెండ్ అయితే బీఆర్ఎస్ పార్టీకి ఛాన్స్ ఇచ్చినట్లు అవుతుందని.. ఫిరాయింపులకు పాల్పడినట్లు సుప్రీం కోర్టుకు సంకేతాలు వెళ్తాయనే కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.సీఎల్పీ సమావేశానికి ముందు మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.. బీసీ కులగణన శాస్త్రీయ పద్ధతిలో జరిగిందన్నారు. ఐఏఎస్‌ల అధికారుల ఆధ్వర్యంలో దాదాపు లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులను గ్రామాల్లో ఇంటి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించినట్లు వెల్లడించారు. కొంత మంది బలహీన వర్గాల మేధావులు, సంఘాల వారు ఏదో తప్పు జరిగినట్లుగా అనవసర కామెంట్లు చేస్తున్నారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుల గణన లెక్కల విషయంలో ఎవరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## ట్రైన్ ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. హైదరాబాద్ టు బెంగళూరు.. కేవలం రెండు గంటల్లోనే చేరుకోవచ్చు..!



**హైదరాబాద్-నవభూమి:**ట్రైన్ ప్రయాణికులకు గుడ్‌న్యూస్. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు కేవలం రెండు గంటల్లోనే చేరుకోవచ్చు. ఆ దిశగా ఇండియన్ రైల్వే కీలక ముందడుగు వేస్తోంది. దేశంలోని ప్రధాన నగరాలను కనెక్ట్ చేస్తూ.. బుల్లెట్ ట్రైన్లు నడిపేందుకు రెడీ అవుతోంది. హైదరాబాద్ ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ కారిడార్ నిర్మించాలని తొలుత రైల్వే శాఖ నిర్ణయించింది. తాజాగా.. కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని యోచిస్తోంది. మైసూరు-చెన్నై మధ్య నిర్మించ తలపెట్టిన హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను కూడా హైదరాబాద్ నగరం వరకు వస్తరించేందుకు సిద్ధమవుతున్నారు. అదే జరిగితే హైదరాబాద్ నుంచి ప్రధాన నగరాలైన ముంబై, చెన్నై, బెంగళూరుకు రెండు నుంచి నాలుగు గంటల్లోనే చేరుకోవచ్చు.

హైదరాబాద్- బెంగళూరు మధ్య దూరం 618 కిలోమీటర్లు ఉంటుంది. ఈ రెండ నగరాల మధ్య చాలా మంది ప్రయాణాలు సాగిస్తుంటారు. రెండు సిటీల్లోనూ ఐటీ పరిశ్రమలు ఉండటంతో ఉద్యోగులు పెద్ద ఎత్తున ప్రయాణాలు చేస్తుంటారు. అందుకు, బస్సులు ట్రైన్లు ఆశ్రయిస్తుంటారు. సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లలో హైదరాబాద్ నగరం నుంచి బెంగళూరు సిటీకి 11 గంటల జర్నీ ఉంటుంది. ఇక హైదరాబాద్ నుంచి వందే భారత్ ట్రైన్ నడుస్తుండగా.. ఇందులో ఎనిమిదిన్నర గంటల సమయం పడుతోంది. ఇంతకన్నా వేగంగా రెండు నగరాల మధ్య జర్నీ చేయాలంటే ఫ్లైట్లను ఆశ్రయించాల్సిందే.

ఈ నేపథ్యంలో బుల్లెట్ ట్రైన్ నడిపితే.. రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం తగ్గనుంది. కేవలం రెండు గంటల్లోనే హైదరాబాద్ నుంచి బెంగళూరు చేరుకోవచ్చు. ఇక హైదరాబాద్-చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా.. ప్రస్తుతం సాధారణ ఎక్స్‌ప్రెస్ ట్రైన్లలో 15 గంటల సమయం పడుతుంది. బుల్లెట్ ట్రైన్ అందుబాటులోకి వస్తే 5-6 గంటల సమయంలోనే ప్రయాణం చేసే ఛాన్స్ ఉంటుంది. ఈ మేరకు రైల్వే అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో జపాన్ తయారీ బుల్లెట్ రైలు నడవనుంది. జపాన్ సంస్థ సాంకేతికత, ఆర్థిక సాయంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. అయితే హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్- చెన్నై కారిడార్‌కు మరికొంత సమయం పట్టే ఛాన్స్ ఉంది.

## ఏఐసీసీ అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ లేఖ .. ఎందుకంటే..

**హైదరాబాద్-నవభూమి:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలకు సోనియా, రాహుల్ గాంధీలకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ మంత్రి కొండా సురేఖ గురువారం లేఖ రాశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీ కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందని స్పష్టం చేశారు. ఇందుకోసం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా శ్రమించారని వెల్లడించారు.ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని బీసీలకు మరింత న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న మేరకు ఈ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పునరుద్ఘాటించారు.

# కులగణన సర్వేలో పాల్గొనని వారికి సూపర్ ఛాన్స్..



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ ప్రస్తుతం కులగణన సర్వే రిపోర్టుపై సర్వత్రా చర్చనడుస్తోంది. అయితే.. ఈ కులగణన సర్వేలో చాలా మంది పాల్గొనలేదని.. వారికి సంబంధించిన డేటా రిపోర్టులో లేదన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని వారిలో ఆసక్తి ఉన్నవారు ఇప్పుడైనా సరే.. ముందుకొచ్చి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గం చూపించేందుకు ఈ కులగణన సర్వే సమాచారం ఉపయోగపడుతుందని భట్టి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కులగణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘ కసరత్తు చేసినట్లు భట్టి వివరించారు.కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని చెప్పారు. దేశంలోనే తొలిసారి కులగణన సర్వేను పూర్తిచేసింది తెలంగాణ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్న కులగణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందని భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్స్రే లాంటిదని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. సామాజిక, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల అమలుకు సర్వే సమాచారాన్ని వినియోగించనున్నట్లు పేర్కొన్నారు.కులగణన జరగొద్దని కొంతమంది చేసిన తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టిన ప్రజలకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. సర్వే సక్సెస్ అయ్యేందుకు సహకరించిన ప్రజలకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు భట్టి ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడినవర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. త్వరలోనే మీడియా సమావేశం నిర్వహించి సర్వే జరిగిన తీరును ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు.

### తెలంగాణ పాలిటిక్స్‌లో మరో ఇంట్రెస్టింగ్ సీన్..

# టీపీసీసీ చీఫ్‌తో అల్లు అర్జున్ మామ భేటీ..!



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. మరో ఇంట్రెస్టింగ్ సీన్ చోటుచేసుకుంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి భేటీ అయ్యారు. మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కాగా.. వీరిద్దరి భేటీలో ఏ ఏ అంశాల గురించి చర్చించారన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠను రేకెత్తిస్తోంది.అయితే.. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న చంద్రశేఖర్ రెడ్డి.. టికెట్ ఆశించిన భంగపడ్డారు. అనంతరం.. రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడిన సుమారు రెండు నెలల తర్వాత (ఫిబ్రవరి 2024లో) కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే.. హస్తం తీర్థం పుచ్చుకుని దాదాపు ఏడాది గడుస్తున్న వేళ.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో చంద్రశేఖర్ రెడ్డి భేటీ కావటం ఇప్పుడు సరికొత్త చర్చకు తెరలేపింది. అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారం తర్వాత చంద్రశేఖర్ రెడ్డి ఓమారు గాంధీభవన్‌కు వెళ్లగా.. ఇప్పుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలవటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.అల్లుడు అల్లు అర్జున్ విషయం గురించి ఏమైనా మాట్లాడారా.. లేకపోతే రాజకీయ విషయాలు ఏమైనా చర్చించారా అన్నది ఇప్పుడు ఆసక్తి కలిగిస్తోంది. అయితే.. అల్లు అర్జున్ అరెస్ట్ సయయంలో డిసెంబర్ 24న కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లగా.. ఆ వ్యవహారంపై చర్చించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ నిరాకరించడంతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. దీనిపై.. స్పందించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాత్రం.. గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్ జరుగుతుండగా చంద్రశేఖర్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఆయన బయటకు వెళ్లిపోయాక తనతో ఫోన్‌లో మాట్లాడారని.. మళ్లీ వచ్చి తనను కలుస్తానని చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.అయితే.. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి తన పాత మిత్రుడేనని, కాంగ్రెస్ వాది కూడా అని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డితో తప్పకుండా మాట్లాడుతానని.. ఏదైనా విషయాలు ఉంటే చర్చించుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మళ్లీ ఇన్ని రోజులకు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వచ్చి మహేష్ కుమార్ గౌడ్‌ను కలవడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# మొదట పరిషత్ ఎన్నికలకే మొగ్గు

**హైదరాబాద్-నవభూమి:**స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను నిర్వహిం చాలనే అభిప్రాయం అధికార పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో వ్యక్తం అవుతోంది. పార్టీ, ఇతర సమావేశా ల్లోనూ అందరు ఇదే అభిప్రాయాన్ని వెల్లడిస్తు న్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ పని తీరుకు పరిషత్ ఎన్నికలు కొలమానంగా నిలుస్తాయని నాయకులు భావిస్తున్నా రు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన సీఎల్పీ సమా వేశంలో మెజారిటీ శాసనసభ్యులు పార్టీ సింబల్‌తో జరిగే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలనే ముందుగా నిర్వహించాలని, ఆ తర్వాతే పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే ప్రభుత్వం మాత్రం ఏ ఎన్నికలు ముందుగా జరుగుతా యనే విషయ మై స్పష్టత ఇవ్వలేదు. గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం ముగిసి ఏడాది గడుస్తుండగా, మండల, జిల్లా పరిషత్ పాలక వర్గాల పదవీ కాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం పంచాయతీ, మండ ల, జిల్లా పరిషత్ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నది. కొత్తగా ఏర్పాటైన పంచాయతీలు, పెరిగిన ఓటర్లను బట్టి ఆయా మండలాల్లో ఎంపీటీసీ స్థానాల సవరణ పూర్తి కావచ్చింది. అయితే గత ఎన్నికల కంటే జిల్లాలో ఒక ఎంపీటీసీ స్థానం జగిత్యాల జిల్లాలోని ఎండపల్లి మండల పరిధిలోకి వెళ్లగా, గతంలో ఎన్నిక లు కాకుండా ఉన్న కుందనపల్లి, లింగాపూర్, వెంకట్రా వుపల్లి ఎంపీటీసీ స్థానాలకు ఈసారి ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. దీంతో జిల్లాలో 13 మండల పరిషత్‌ల్లోని 140 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో కొన్ని మాత్రమే అమలయ్యాయి. ఇప్పటి వరకు అమ లు చేసిన పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకపోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రభుత్వం సూచిస్తున్నది. ఇప్పటి వరకు రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ కాగా, రైతు భరోసా పథకం ఆరంభం అయ్యింది. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్, రూ.500లకే సబ్సిడీ వంట గ్యాస్, రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సదుపా యం కల్పించారు. గత నెల 26న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ఆరంభించారు. రైతుభరోసా పథకం ద్వారా బుధవారం నుంచి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. ఈ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకవెళ్లని కారణంగా రావాల్సిన మైలేజీ రావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అలాగే ఏ రాష్ట్రం చేయని విధంగా ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన అంశాలపై విస్తృత ప్రచారం చేయాలని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేలా కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేస్తున్నది. వీటిని ప్రజల్లోకి తీసుకవెళ్లిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉన్నది.

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ప్రభు త్వం చేపట్టిన కుల గణన సర్వే కారణంగా బీసీ రిజ ర్వేషన్ల అంశం కొలిక్కి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయ కులు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు రాజ్యాంగబద్ధంగా కాకపోయినా, పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టిక్కెట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో రిజర్వేషన్లపై నెలకొన్న సందిగ్ధతకు కొంత తెరపడినట్లర య్యింది. రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు కల్పించడం ఇప్పట్లో సాధ్యం కాదని స్పష్టం కావడంతో ముందుగా పంచాయతీ ఎన్నికల కంటే పార్టీ సింబల్‌తో జరిగే మండల, జిల్లాపరిషత్ ఎన్నికలను నిర్వహిస్తే ప్రభుత్వ పనితీరుపట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారా, వ్యతిరే కంగా ఉన్నారా తెలియనున్నదని పార్టీ నాయకులు అంటున్నారు. అనుకూల ఫలితాలు వస్తే మిగతా ఎన్నికల్లో పార్టీ పరంగా విజయం సాధించడం నల్లేరుపై నడకేనని పార్టీ నాయకులు అంటున్నారు. ప్రభుత్వం కూడా ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను నిర్వహించేందుకే మొగ్గు చూపుతున్నట్లు కనబడుతోంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% సీట్లు ఇస్తాం

**(1వపేజీ తరువాయి)**సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కోసం, పార్టీ బలోపేతం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని.. ఇందుకోసం ఎమ్మెల్యేలు పూర్తిస్థాయిలో పని చేయాలని సూచనలు చేశారు. గ్రామాల్లో పార్టీ బలాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవ విజయాలు సాధించే బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదేనన్నారు. సా?నిక సంస్థల ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం వేగవంతంగా పనులు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, వివిధ నిర్మాణాలకు అనుమతులు, నిధుల కేటాయింపు కోసం సంబంధిత మంత్రులను కలవాలని సీఎం సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండేలా..బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడానికి.. వారికి అధికారంలో మద్దతుగా నిలిచేందుకు పార్టీ కట్టుబడి ఉందన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ నేతలు, కేడర్ ఒక్క తాటిపై నిలిచి పనిచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మరింత బలపడుతుందన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ విజయం కోసం పాటుపడాలని, గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇటీవల పార్టీ లైన్ దాటుతున్న నేతల అంశంపై సీఎల్పీ సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. ఎవరైనా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తే కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పార్టీ విధానాలపై ఎవరికైనా అనుమానాలు ఉంటే.. అంతర్గతంగా చర్చించాలని కాంగ్రెస్ సీనియర్ నేతలు సూచించినట్లు తెలుస్తోంది. బీసీ కులగణనతో పాటు ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ సర్కారు తీసుకున్న నిర్ణ యాలపై 2 బహిరంగ సభలు పెట్టాలని నిర్ణ యించారు. ఈ సభలకు ఖర్గే, రాహు ల్‌లను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# గీత దాటితే..వాత!

**(1వపేజీ తరువాయి)**ఎమ్మెల్యేలకు ప్రయారిటీ ఇవ్వాలని మంత్రులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. కులగణనతో రాష్ట్రంలో బీసీలే అధికంగా ఉన్నారని తేలిందని, దీని వల్ల రాబోయే రోజుల్లో బీసీలకు ప్రాధాన్యత పెరుగుతుందని,బీసీ లీడర్లను ప్రోత్సహించాలని సీఎం కోరారు. అలాగే బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై ప్రచారం చేయాలని... 'స్థానిక' ఎన్నికలకు రెడీగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలను కోరినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకురాలు దీపాదాస్ మున్షీ కూడా పాల్గొన్నట్లు తెలుస్తోంది.

## ఐక్యతతోనే ఉన్నాం

**(1వపేజీ తరువాయి)** తెలిపారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించినట్లు వివరించారు. మెదక్, సూర్యాపేటలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభలు బీసీ కులగణన విజయవంతంపై సూర్యాపేటలో రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా బహిరంగ సభ ఎస్సీ వర్గీకరణపై మెదక్‌లో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే ముఖ్య అతిథిగా బహిరంగ సభ నిర్వహిస్తామని టీపీసీసీ నేత పేర్కొన్నారు.

## తెలంగాణకు కేంద్ర నిధులు

**(1వపేజీ తరువాయి)** పొందింది. ప్రాధాన్యత లేని జిల్లాలకు రూ.20 కోట్లు పొందేందుకు అర్హత పొందింది. ఈ మైలురాయి కింద మొత్తం అర్హత కలిగిన ప్రోత్సాహకం రూ.51.5 కోట్లు. ఈ ఆర్థిక సాయం రాష్ట్రంలో రవాణా రంగం అభివృద్ధికి ఉపయోగపడనుంది.

## జగన్ టీంలోకి కొత్త వ్యూహకర్త!

**(1వపేజీ తరువాయి)**పని చేసిన రాబిన్ సింగ్ వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో.. 2024 ఎన్నికల్లోనూ వైసీపీకి రాజకీయ వ్యూహకర్తగా వ్యవహరించారు. కానీ, ఆ ఎన్నికల్లో వైసీపీ పరాజయం పాలైంది. 2019 ప్రశాంత్ కిశోర్ టీంలో మరో సభ్యుడిగా ఉన్న రాబిన్ శర్మ - శంతన్ టీంలు టీడీపీ కోసం తాము ఏర్పాటు చేసిన షో టైం కన్సల్టెన్సీ ద్వారా సేవలు అందించారు. వైసీపీ కోసం కొత్తగా 2024 ఎన్నికల వేళ ప్రశాంత్ కిశోర్ సలహాలు - సూచనలు, సేవలను టీడీపీ వినియోగించుకుంది. ప్రచారంలో ప్రశాంత్ కిశోర్ సూచించిన అంశాలు ప్రచారంలో టీడీపీకి కలిసి వచ్చాయి. ఇక, నాడు టీడీపీ కోసం పని చేసిన షో టైం కన్సల్టెన్సీ ప్రస్తుతం టీడీపీకి రాజకీయంగా తమ వ్యూహాలు.. సర్వీసులు అందిస్తోంది. ఈ టీంలో కీలకంగా ఉన్న శంతన్ ఇప్పుడు వైసీపీ కోసం పని చేసేందుకు రంగంలోకి దిగుతున్నారని ప్రచారం సాగుతోంది. ఇదే వాదన టీడీపీతో పాటుగా వైసీపీ లోనూ బలంగా వినిపిస్తోంది. 2024 ఎన్నికల సమయంలో వైసీపీలో ముఖ్యులను టీడీపీలోకి తీసుకు రావటం.. టీడీపీ నేతలను జనసేన - బీజేపీ నుంచి పోటీ చేయించటంలో శంతన్ సలహాలు కీలకంగా పని చేసాయి. సానుకూల ఫలితాలను ఇచ్చాయి.

## తల్లికి వందనం అమలు

**(1వపేజీ తరువాయి)**నిర్ణయించారు. కీలక నిర్ణయాలు ఇప్పటికే కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ తో పాటుగా అన్నదాత సుఖీభవ అమలు చేసేలా ప్రభుత్వం నిర్ణయించింది. మూడు విడతల్లో ఈ నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలనేది తాజా ప్రతిపాదన. ఇక, మధ్నాహ్న భోజన పథకంలో సన్న బియ్యం వినియోగిస్తున్నట్లు మంత్రి లోకేష్ కేబినెట్ భేటీలో వెల్లడించారు. ప్రాంతాల వారీగా అక్కడి రుచులకు అనుగుణంగా విద్యార్ధులకు మధ్నాహ్న భోజన పథకంలో మెనూ అమలు చేస్తున్నట్లు వివరించారు. మొత్తం 21 అంశాల పై చర్చించి.. నిర్ణయాలు తీసుకున్న మంత్రివర్గ భేటీలో.. మద్యం వ్యాపారులకు మార్జిన్ ను 10.5 నుంచి 14 శాతంకు పెంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భారత్ లో తయారైన విదేశీ మద్యం , బీర్, ఎఫ్ ఎల్ స్పిరిట్ ల పై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ సవరణను ఆమోదించారు. ప్రజల్లోకి మంత్రులు నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఇకపై 34 శాతం రిజర్వేషన్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిం ది. ఈ నిర్ణయంతో బీసీలకు కీలక పదవులు దక్కే అవకాశం ఉంది. ఇదే సమయంలో నామినేటెడ్ పోస్టుల్లో బీసీ ఎస్సి ఎస్టీ, మైనారిటీ లకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2019 లో చేసిన చట్టాన్ని వెనక్కు తీసుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. స్టాంపు లు రిజిస్ట్రేషన్ల శాఖ లో డాక్యుమెం ట్ ల రిజిస్ట్రేషన్ కు డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశ పెట్టే ప్రతిపాదన పై కేబినెట్ చర్చించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 24 నుంచి ప్రారంభించేలా ప్రభుత్వం సూత్ర ప్రాయంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు మరింత బాధ్యత తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేసారు. మూడు నెలల పాటు ప్రజల్లోనే ఉండాలని నిర్దేశించారు.

## మగాళ్లకూ డ్వాక్రా సంఘాలు

**(1వపేజీ తరువాయి)**నిర్ణయించింది. రెండో విడతలో అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, అంబేద్కర్ కోనసీమ, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు జిల్లాల్లో సంఘాలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. సంఘాల ఏర్పాటులో భాగంగా కార్మికుల గుర్తింపుకోసం ఆయా జిల్లాల్లో త్వరలో సర్వే నిర్వహించాలని మెప్మా అధికారులు నిర్ణయించారు. సభ్యులకు ఇచ్చిన రుణ మొత్తాన్ని తమ కుటుంబ, వృత్తి అవసరాల కోసం, ఉపాధి అవకాశాల కోసం వాడుకునే వెసులుబాటు కల్పించారు. పురుష డ్వాక్రా సంఘాల ఏర్పాటు పైన సానుకూల స్పందన కనిపిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## పరిశ్రమలకు విద్యుత్ రాయితీలు

**(1వపేజీ తరువాయి)**తీసుకున్నాం. బాధిత రైతులకు ఎకరానికి రూ.8 లక్షలు ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్ పెడుతున్నాం. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డైనమిక్ క్యూ మేనేజ్ మెంట్ ఏర్పాటు చేస్తాం. పేదలకు ఇళ్ల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం ఏమీ పట్టనట్టు వ్యవహరించింది. కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాం. పోలవరం నిర్వాసితుల ఇళ్లు త్వరగా పూర్తిచేయాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విద్యుత్ భారం ప్రజలపై పడకూడదని సీఎం చెప్పారు" అని మంత్రి పార్థసారథి వివరించారు.

### గురుకులంలో ఉరేసుకొని టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య



**షాద్‌నగర్-నవభూమి:** గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ జనరల్ గురుకులంలో గురువారం ఉదయం ఈ ఘటన జరిగింది. విద్యార్థులు ప్రార్థన కోసం సిద్ధమవుతున్న సందర్భంలో ఆరాధ్య (15) ఎవరూ లేని ఏడో తరగతి గదిలోకి వెళ్లి ఉరేసుకుంది. విద్యార్థినులు, ఉపాధ్యాయులు.. ఆమెను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలిక నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని చొక్కన్నపల్లికి చెందిన కొమ్ము రమేశ్-రజిత దంపతుల కూతురు.. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.



## రాష్ట్ర ప్రభుత్వానికి లోబడి గవర్నర్ ఉండాల్సిందే..

**చెన్నై-నవభూమి:** రాష్ట్రప్రభుత్వానికి గవర్నర్ కట్టుబడి వుండాల్సిందేనని రాష్ట్ర న్యాయశాఖామంత్రి రఘుపతి వ్యాఖ్యానించారు. రాష్ట్ర గవర్నర్ రాజ్యాంగ ధర్మాన్ని గౌరవించేలా ఆయా రాష్ట్రప్రభుత్వాలకు కట్టుబడి పని చేయాల్సిందేనని ప్రధాని నరేంద్రమోదీ ఇటీవల తన ఎక్స్‌పేజీలో పోస్టు చేశారు. దానిపై తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి ఎలాంటి సమాధానం చెప్తారని మంత్రి రఘుపతి ప్రశ్నించారు.ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం



భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అసెంబ్లీ సమావేశాల ప్రారంభోత్సవానికి గవర్నర్‌ను ఆహ్వానించారని, అయితే గవర్నర్ సభా హక్కులను ఉల్లంఘించి, ప్రసంగించకుండానే అసెంబ్లీ నుండి వెళ్లిపోయారని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రప్రభుత్వాలకు గవర్నర్లు కట్టుబడి పనిచేయాల్సిందేనన్న న్యాయపరమైన వాస్తవాన్ని ప్రధాని నరేంద్రమోదీ అంగీకరించారని, ఇందుకు గవర్నర్ ఏమి బదులిస్తారని మంత్రి ప్రశ్నించారు.

## ట్రాక్టర్ నడిపేందుకు స్కూల్ ఎగ్గొట్టిన నలుగురు మైనర్లు.. బోల్తా పడి ముగ్గురు మృతి..



**ఛత్తీస్‌గఢ్-నవభూమి:** నలుగురు మైనర్లు స్కూల్ ఎగ్గొట్టి చేసిన పనికి వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంది. ఆ క్రమంలో ట్రాక్టర్ నడిపేందుకు యువకులు బయటకు వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో ట్రాక్టర్ బోల్తా పడటంతో ముగ్గురు మైనర్లు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ ధమ్‌తారి జిల్లా కురుద్ సమీపంలో చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో..ఈ దుర్ఘటన ధమ్‌తారి జిల్లా కురుద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్రా గ్రామ సమీపంలో జరిగింది. పోలీసులు ఈ ప్రమాదం గురించి గురువారం సమాచారం అందించారు. ఆ క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా 16 ఏళ్ల ప్రీతమ్ చంద్రకర్ ఉన్నారని, మయాంక్ ధ్రువ్, హెూనేంద్ర సాహు, గాయపడ్డ బాలుడు అర్జున్ యాదవ్ ఈ ప్రమాదంలో భాగస్వాములయ్యారని తెలిపారు. మృతులలో 16 ఏళ్ల ప్రీతమ్ చంద్రకర్, 16 ఏళ్ల మయాంక్ ధ్రువ్, 14 ఏళ్ల హెూనేంద్ర సాహు చర్రా గ్రామానికి చెందినవారు. గాయపడిన బాలుడు అర్జున్ యాదవ్ బనగర్ గ్రామానికి చెందిన వారని పేర్కొన్నారు.స్థానికుల విచారం..ఈ నలుగురు బాలురు గురువారం స్కూలుకు వెళ్లకుండా ట్రాక్టర్ నడిపేందుకు వెళ్లిన క్రమంలో ప్రమాదం జరిగింది. సమాచారం ప్రకారం ప్రీతమ్ చంద్రకర్ తన ఇంటి వద్ద ఉన్న ట్రాక్టర్‌ను తీసుకుని మిగతా ముగ్గురు బాలుళ్లతో కలిసి కురుద్ గ్రామానికి వెళ్లారు. ఆ క్రమంలో తిరిగి వస్తున్నప్పుడు ట్రాక్టర్ నడిపిస్తున్న ప్రీతమ్ చంద్రకర్ ట్రాక్టర్‌పై నియంత్రణ కోల్పోయాడు.ఆ క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడి, ముగ్గురు బాలురు క్రింద చిక్కుకుని అక్కడికక్కడే మరణించారు. గాయపడిన అర్జున్ యాదవ్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించగా, అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదం పట్ల స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమవలస దారులకు సంకెళ్లు.. స్పందించిన విదేశాంగ మంత్రి



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అక్రమ వలసదారులను తిరిగి స్వదేశానికి పంపుతోన్న తరుణంలో.. వారి పట్ల ఆ దేశం వ్యవహరిస్తున్న తీరుపై రాజ్యసభలో ప్రతిపక్షాలు గురువారం తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ రాజ్యసభలో స్పందించారు. అక్రమ వలసదారులను స్వదేశానికి పంపడం నేడు కొత్తేమి కాదన్నారు. ఇది ఆ దేశ ప్రామాణిక విధానమని ఆయన తెలిపారు. విమానంలో వారిని తిరిగి తీసుకు వస్తున్న తరుణంలో వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం మాత్రం సరికాదని మంత్రి జైశంకర్ అభిప్రాయపడ్డారు. విదేశాలల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు తేలితే తమ పౌరులను తిరిగి తీసుకు రావడం అన్ని దేశాల ప్రాథమిక బాధ్యత అని మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. అయితే ఇలా దేశం నుంచి వెనక్కి పంపుతోన్న వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా ఉండాలని.. అమెరికా అధికారులతో తాము సంప్రదింపులు జరుపుతోన్నట్లు ఆయన తెలిపారు. ఇక బహిష్కరణకు గురైన వారు అందించిన సమాచారం ఆధారంగా.. ఏజెంట్లు.. ఏజెన్సీలపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.ఈ అంశంపై అమెరికా ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు. ఇదే సమయంలో.. చట్టబద్ధమైన ప్రయాణికులకు వీసాలను సులభతరం చేయడంతోపాటు .. అక్రమ వలసదారులపై కఠినమైన చర్యలు తీసుకోవడం ఉండాలన్నారు. అయితే మహిళలు, చిన్న పిల్లలతో ఈ విధంగా వ్యవహరించడం లేదని తమకు సమాచారం అందిందని తెలిపారు.మరోవైపు లోక్‌సభలో.. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న వారిని తిరిగి స్వదేశానికి పంపడంపై కాంగ్రెస్ ఎంపీలు మాణికం ఠాగూర్, గౌరవ్ గోగొయ్‌లతోపాటు కేసీ వేణుగోపాల్ ఇచ్చిన వాయిదా తీర్మానానికి సంబంధించి నోటీసులు అందజేశారు. అమృత్‌సర్‌లో బుధవారం సీ 17 యుద్ధ విమానంలో 104 మంది భారతీయ అక్రమ వలసదారులు యూఎస్ నుంచి తిరిగి వచ్చిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు యూఎస్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన వలసదారుల చేతులకు సంకెళ్లు వేశారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రతిపక్షాలు సైతం మండిపడుతోన్నాయి.అమెరికా నుంచి బహిష్కరణకు గురైన భారతీయుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు విమర్శించారు. అక్రమ వలసదారుల పట్ల వ్యవహరించిన తీరు పట్ల ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఈ ప్రయాణంలో తమ చేతులకు సంకెళ్లు వేశారని.. అమృత్‌సర్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం తమ చేతులకు ఉన్న సంకెళ్లు విప్పారంటూ అక్రమ వలసదారులు పేర్కొన్నారు. అదీకాక ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్‌తోపాటు ఇతర ప్రతిపక్ష ఎంపీలు అమెరికా అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా.. పార్లమెంట్‌లో ప్రదర్శన నిర్వహించారు. అలాగే మరికొంత మంది నాయకులు అయితే చేతులకు సంకెళ్లు ధరించారు.

## బంగారం స్మగ్లింగ్‌లో వీరి తెలివితేటలకు షాకవ్వాల్సిందే..

**న్యూఢిల్లీ-నవభూమి:**ఢిల్లీ ఎయిర్ పోర్టులో కస్టమ్స్ అధికారులు ఇవాళ (గురువారం) తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో విమానాశ్రయంలో అనుమానాస్పందగా తిరుగుతున్న ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకుని విచారించారు. అధికారుల విచారణలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఇటలీలోని మిలాన్ నుంచి ఇద్దరు ప్రయాణికులు ఢిల్లీకి వచ్చినట్లు చెప్పారు. ఇద్దరు ప్రయాణికులను పరిశీలించగా 10 కేజీల బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.ఆ బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే తొలుతగా వారు తీసుకువచ్చిన బ్యాగులను స్కాన్ చేశారు. ఇందులో ఏం కనిపించలేదు. ఆ తర్వాత ప్రయాణికులను అధికారులు పరిశీలించారు. ప్రత్యేకంగా తయారు చేసిన బెల్ట్‌లను అధికారులు గుర్తించారు. నిందితుల నుంచి రూ. 5 కిలోల బంగారు నాణేలు బయటపడ్డాయి. ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా వీటిని మన దేశంలోకి తీసుకువచ్చినట్లు విచారణలో వెల్లడైంది. వారిద్దరి నుంచి మొత్తంగా 10.092 కేజీల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.7.8 కోట్ల పైనే ఉంటుందని అంచనా వేశారు.

## షిర్డీ వెళ్లాలనుకుంటున్నారా.. అయితే ఈ విషయం కచ్చితంగా తెలుసుకోవాల్సిందే!



**న్యూఢిల్లీ-నవభూమి:**షిర్డీ వెళ్లాలి అనుకుంటున్న వారు కచ్చితంగా ఈ వార్త తెలుసుకోవాల్సిందే. లేదంటే అక్కడకు వెళ్లాకా ఉచిత భోజనం కోసం తిప్పలు పడాల్సి వస్తుంది. అనవసరంగా ఎక్కువ డబ్బులు పెట్టి బయట హెూటళ్లలో భోజనం చేయాల్సి వస్తుంది. ఎందుకు అంటారా.. షిర్డీ సాయి బాబా ఆలయ నిర్వాహకులు ప్రసాదాలయం నిబంధనల్లో కీలక మార్పులు చేశారు. ముఖ్యంగా ప్రసాదాలయంలో టోకెన్ వ్యవస్థను అమలు చేయబోతున్నట్లు తాజాగా ప్రకటించారు. టోకెన్ లేని పక్షంలో భోజనం పెట్టమని, కనీసం ప్రసాదాలయంలోకి కూడా రానివ్వమని వివరించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.షిర్డీ సాయి బాబా ఆలయ ప్రసాదాలయం నిబంధనల్లో కీలక మార్పులు చేసింది ఆలయ ట్రస్ట్. ముఖ్యంగా మద్యపానం, ధూమపానం, నేర ప్రవృత్తి ఉన్నవారిని అరికట్టేందుకు.. ప్రసాదాలయంలో టోకెన్ వ్యవస్థను తీసుకు వచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఇంతకాలం బాబా దర్శనానంతరం నేరుగా వెళ్లి భక్తులు ఉచిత భోజనం చేసే వాళ్లు. కానీ ఇకపై టోకెన్లు తీసుకుని ఆ తర్వాతే ప్రసాదాలయంలోకి ప్రవేశించి భోజనం చేయాలి. టోకెన్లు తీసుకోకపోతే లోపలికి వెళ్లి ఉచితంగా భోజనాన్ని చేయలేరు. కనీసం ప్రసాదాలయంలోకి కూడా వెళ్లలేరు.ఈ విషయాన్ని నేరుగా సాయి సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోరక్ష్ గాడిల్కర్‌యే వెల్లడించారు. అలాగే ప్రతిరోజూ షిర్డీకి వచ్చే 50 వేల మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు వివరించారు. అయితే అనేక మంది మద్యం సేవించి, నేర ప్రవర్తన కల్గిన వాళ్లు కూడా నేరుగా ప్రసాదాలయానికి వచ్చి భోజనం చేస్తున్నారని.. అనేక ఫిర్యాదులు వచ్చినట్లు వివరించారు. అలాంటి వారిని అడ్డుకోవడానికే ఈ టోకెన్ల పద్ధతి తీసుకు వస్తున్నట్లు గోరక్ష్ గాడిల్కర్ తెలిపారు.టోకెన్లతో పాటు అవి కూడా ఫ్రీయే..! దర్శనానంతరం టోకెన్లు తీసుకోవడానికి వచ్చే భక్తులకు.. కేవలం టోకెన్లే కాకుండా విభూధి ప్యాకెట్, బూందీ ప్రసాదాన్ని కూడా అందించబోతున్నట్లు ప్రకటించారు. దర్శనానికి ముందే భోజనం చేయాలనుకున్న వారికి కూడా టోకెన్లు ఇస్తామన్నారు. అంతేకాకుండా సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో నడిచే రెండు ఆస్పత్రుల రోగులు, వారి కుటుంబీకులకు వసతి ఏర్పాట్లు చేస్తామన్నారు. అలాగే ఉచిత భోజన టోకెన్లను కూడా ఇస్తామన్నారు. షిర్డీకి వచ్చిన ఏ ఒక్క భక్తుడూ ఆకలితో వెనక్కి తిరిగి వెళ్లకుండా చూడడమే తమ లక్ష్యం అని.. ఈ విషయాన్ని గుర్తించి భక్తులు విధిగా టోకెన్లు తీసుకోవాలని కోరారు.

## మధ్యప్రదేశ్‌లో కూలిన ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ జెట్



**న్యూఢిల్లీ-నవభూమి:** మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. భారత వాయుసేనకు చెందిన ఫైటర్ జెట్ కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకుని రంగంలోకి దిగిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు యుద్ధ విమానం కూలిపోవడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో భారత వైమానిక దళం.. పాక్ స్థావరాలపై దాడులు చేయడంలో ఈ మిరాజ్ 2000 ఫైటర్ జెట్లు కీలక పాత్ర పోషించాయి. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన మిరాజ్ 2000 ఫైటర్ జెట్.. కూలిపోయింది. మధ్యప్రదేశ్‌లోని శివ్‌పురి సమీపంలో ఇవాళ ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో ఆ మిరాజ్ 2000 యుద్ధ విమానంలో ఇద్దరు పైలట్లు ఉండగా.. వారు సురక్షితంగా బయటపడ్డారు. ఇద్దరు పైలట్లు స్వల్ప గాయాలతో బయటపడినట్లు స్థానికులు తెలిపారు. సాధారణ శిక్షణలో భాగంగా బయల్దేరిన ఈ మిరాజ్ 2000 ఫైటర్ జెట్.. శివ్‌పురి సమీపంలో.. జనావాసాలు లేని ప్రాంతాల్లో కూలిపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు వెల్లడించారు.

ఫైటర్ జెట్ కూలిపోయిన తర్వాత ఆ ప్రాంతంలో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇక ఈ విషయాన్ని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అయితే రంగంలోకి దిగిన వైమానిక దళ అధికారులు.. అసలు ఈ ప్రమాదానికి కారణం ఏంటి.. మిరాజ్ 2000 ఎలా కూలిపోయింది అనే దానిపై దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీని ఆదేశించారు.ఫ్రాన్స్‌కు చెందిన డస్సాల్ట్ ఏవియేషన్ ఈ మిరాజ్ 2000 ను తయారు చేసింది. ఈ మల్టీరోల్ ఫైటర్ జెట్ మిరాజ్ 2000ను మొట్టమొదటిసారిగా 1978లో రూపొందించింది. అయితే 1984లో ఫ్రెంచ్ ఎయిర్‌ఫోర్స్.. తమ సైన్యంలో ప్రవేశపెట్టింది. మొత్తంగా 600 మిరాజ్ 2000 ఫైటర్ జెట్లను తయారు చేయగా.. అందులో 50 శాతం అంటే 300 మిరాజ్ 2000 యుద్ధ విమానాలను భారత్ సహా 8 దేశాలకు ఎగుమతి చేసినట్లు డసాల్ట్ సంస్థ తమ వెబ్‌సైట్‌లో వెల్లడించింది.ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో ప్రమాదానికి గురైన మిరాజ్ 2000 ఫైటర్ జెట్.. ఇద్దరు కూర్చునే విధంగా ఉండగా.. ఇందులో సింగిల్ సీట్ వెర్షన్ కూడా ఉన్నట్లు డసాల్ట్ సంస్థ వర్గాల ద్వారా తెలుస్తోంది. కార్గిల్ యుద్ధం సమయంలో భారత వైమానిక దళానికి ఈ మిరాజ్ 2000 ఫైటర్ జెట్లు బాగా ఉపయోగపడ్డాయి. ఆ సమయంలో భారత్‌పాక్ యుద్ధంలో.. ఉగ్రవాదులు, పాకిస్తానీ బలగాలు ఆక్రమించిన కొండలపైకి లేజర్ గైడెడ్ బాంబులను చాలా కచ్చితత్వంతో జారవిడవడంలో మిరాజ్ 2000 యుద్ధ విమానాలు ఎంతగానో ఉపయోగపడినట్లు సైనిక అధికారులు పేర్కొంటున్నారు.

మరోవైపు.. 2019 ఫిబ్రవరిలో పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లోని టెర్రరిస్ట్ క్యాంప్‌పై భారత వైమానిక దళం.. బాంబు దాడి చేసిన సమయంలో కూడా ఈ మిరాజ్ 2000 ఫైటర్ జెట్‌నే ఉపయోగించినట్లు తెలుస్తోంది.

## బాబోయ్.. ఈ బైక్‌పై 311 కేసులు.. రూ. 1.61 లక్షల ఫైన్..



**బెంగళూరు-నవభూమి:** ట్రాఫిక్ నిబంధ నలు తప్పనిసరిగా పాటించా లని ట్రాఫిక్ పోలీసులు తరచూగా సూచిస్తుంటారు. ఇందుకోసం వారు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుంటారు. అయితే కొంతమంది మాత్రం యథే చ్ఛగా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. అయితే ఇలాంటి వారిపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగానే ట్రాఫిక్ పోలీసులు భారీగా చలాన్లు విధిస్తున్నారు.అయితే బెంగళూరులో కూడా ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహారిస్తున్నారు. ఓ ద్విచక్రవాహనదారుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాడు. ఆ వ్యక్తి రికార్డు స్థాయిల్లో ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడ్డాడు. ఆయన నడిపే స్కూటర్‌పై ఏకంగా 311 కేసులను ట్రాఫిక్ పోలీసులు నమోదు చేశారు. రూ.1.60 లక్షల జరిమానా విధించారు. మరోసారి అతను ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడకుండా సీజ్ చేశారు. ఇంత పెద్ద మొత్తంలో చలానా చెల్లించాలంటే మాటలా. కాని సదరు వ్యక్తి మాత్రం భారీగా నమోదైన చలానాలను చెల్లించి తన వాహనాన్ని తీసుకెళ్లాడు. ఈ వార్త తెలిసిన వారు అవాక్కవుతున్నారు.బెంగళూరులోని కలాసిపాల్య ప్రాంతంలో పెరియాస్వామి అనే వ్యక్తి నివసిస్తున్నాడు. ఆయనకు ఓ ట్రావెల్ ఏజెన్సీ ఉంది. అయితే ఆ వ్యక్తి మాత్రం యథేచ్ఛగా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడ్డాడు. పెరియాస్వామి నడిపే స్కూటర్‌పై రికార్డు స్థాయిలో ట్రాఫిక్ ఉల్లంఘనలను పోలీసులు నమోదు చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం, ప్రయాణంలో మొబైల్ వినియోగం, సిగ్నల్ జంపింగ్ తదితర కేసులు నమోదు చేశారు. అయితే పోలీసులు మాత్రం చూసీ చూడనట్లుగా వదిలేశారు. అయితే స్థానికంగా ఉండే యువకుడు మాత్రం పెరియాస్వామి తరచూగా ఉల్లంఘనలకు పాల్పడటం గమనించాడు.ఇలా ఏడాది కాలంగా గమనిస్తున్న యువకుడు పెరియాస్వామి నడిపే స్కూటర్‌ను ఫొటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఈ స్కూటర్‌ను ఇంకా ఎందుకు సీజ్ చేయలేదని పోలీసులను ప్రశ్నించాడు. స్కూటర్‌పై ఉన్న ట్రాఫిక్ ఉల్లంఘనలు, జరిమానాలకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలోని అతని పోస్టుకు జత చేశాడు. సోషల్ మీడియాలో యువకుడు పెట్టిన పోస్టు నిమిషాల వ్యవధిలో బాగా వైరల్ అయింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు ఆగమేఘాల మీద చర్యలు చేపట్టారు. పెరియాస్వామి స్కూటర్‌పై 311 ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు ఉన్నట్లు గుర్తించారు. దాదాపు రూ.1,61,500 చలాన్లను బెంగళూరు సిటీ మార్కెట్ ట్రాఫిక్ పోలీసులు విధించి వాహనాన్ని సీజ్ చేశారు. ఇదిలా ఉంటే మరుసటి రోజే పెరియాస్వామి తన స్కూటర్‌ను తీసుకెళ్లడానికి పోలీసు స్టేషన్‌కు వెళ్లాడు. అయితే ఆయనకు ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఇక మీదట ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు.

## కేరళ యువకుడికి దుబాయ్‌లో రూ.59 కోట్ల లాటరీ




**కేరళ-నవభూమి:**కేరళకు చెందిన ఓ యువకుడు.. పని నిమిత్తం అబుదాబికి వెళ్లాడు. గత 19 ఏళ్లుగా అక్కడే ఉంటూ పొట్టపోసుకుంటున్నాడు. ఇన్నాళ్లూ ఆర్థికంగా అనేక సమస్యలు అనుభవించిన ఇతడిని తాజాగా అదృష్టం వరించింది. ముఖ్యంగా అతడు కొన్ని లాటరీ టికెట్‌కు రూ.59,60,43,500 జాక్ పాట్ తగిలింది. ఇలా ఒక్క రోజులోనే కోటీశ్వరుడుగా మారిన ఈ యువకుడు ఆ డబ్బుతో ఏం చేయబోతున్నాడో, ఎలా దీన్ని గెలుచుకో గలిగాడో మనం ఇప్పుడు తెలుసుకుందాం.కేరళలోని కోజికోడ్ నారిపట్టాకు చెందిన ఆషిక్ పదింజరత్‌కు 39 ఏళ్లు. 19 ఏళ్ల క్రితమే ఉపాధి నిమిత్తం అబుదాబి వెళ్లిన అతడు అక్కడే రియల్ ఎస్టేట్ రంగంలో పని చేస్తున్నాడు. వచ్చే కొద్ది జీతంతోనే తాను బతుకుతూ, ఇంటికి కూడా డబ్బులు పంపిస్తున్నాడు. అయితే గత పదేళ్ల నుంచి అతడు లాటరీలో టిక్కెట్లు కొనుగోలు చేస్తున్నాడు. తన వద్ద ఉన్న కాస్త డబ్బులతోనే నిత్యం టికెట్లు కొంటూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. ఇలా ఇప్పటి వరకు అనేక టికెట్లు కొన్నా ఒక్కసారి కూడా డబ్బు గెలుచుకోలేకపోయాడు. కానీ తాజాగా తీసుకున్న టికెట్ ద్వారా మాత్రం అతడిని అదృష్టం వరించింది. ముఖ్యంగా అబుదాబిలో బుధవారం రోజు తీసిన లాటరీ 271వ డ్రాలో ఆషిక్ విజేతగా నిలిచాడు. ఇలా 25 మిలియన్ల దీరామ్‌లను గెలుచుకున్నాడు. భారత కరెన్సీ ప్రకారం రూ.59,60,43,500 గెలుచుకున్నాడు. అయితే ఈ టికెట్ ఆషిక్ కొనుగోలు చేసిన 100వ టికెట్ కాగా.. తెగ సంబుర పడిపోతున్నాడు.ముఖ్యంగా దీనికి ఎలాంటి టాక్స్ లేదని తెలిసి మరింత గంతులేస్తున్నాడు. గెలుచుకున్న డబ్బుల్లోంచి రూపాయి కూడా కట్ కాకపోవడంతో.. ఆషిక్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ముఖ్యంగా ఈ విషయం తెలిసిన వెంటనే కేరళలోని తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మరీ ఈ విషయాన్ని వివరించాడు. దీంతో వాళు కూడా ఇక తమ కష్టాలు గట్టెక్కాయంటూ తెగ మురిసిపోతున్నారు.ముఖ్యంగా ఆయన తండ్రి మాట్లాడుతూ.. ఆషిక్ 10 సంవత్సరాలుగా లాటరీ టికెట్లు కొంటున్నాడని.. గెలిచే వరకు తాను టికెట్లు కొంటూనే ఉంటానని చెప్పినట్లు వివరించాడు. అతడు కోరుకున్నట్లుగానే పదేళ్లకు, వందో టికెట్ ద్వారా అదృష్టం వరించిందని వివరించారు. త్వరలోనే తన కుమారుడు కేరళకు వస్తాడని.. ఇకపై ఇక్కడే ఉండి ఏదో ఒక వ్యాపారం చేసుకుంటాడని తెగ

## 40 అడుగల లోతైన బావిలో పడిపోయిన భర్త.. కాపాడేందుకు భార్య సాహసం.. హ్యాట్సాఫ్ అనాల్సిందే




**ఎర్నాకులం-నవభూమి**ఇంటి వెనుక పెరడులో ఉన్న భర్త.. నిచ్చెన సాయంతో చెట్టుపైకి ఎక్కి మిరియాల గుత్తులను తెంపుతున్నారు. ఈ సమయంలో ఆయన నిలబడి ఉన్న నిచ్చెన అదుపు తప్పింది. దీంతో అక్కడే ఉన్న బావిలో ఆయన పడిపోయారు. ఆయన నూతిలో పడినప్పుడు పెద్ద శబ్దం రావడంతో భార్య ఏదో జరిగి ఉంటుందని లోపలి నుంచి బయటకు వచ్చింది. భర్త నూతిలో పడిపోయినట్టు గ్రహించి.. కాపాడాలని కేకలు వేసింది. అంతటితో ఆమె సరిపెట్టుకోలేదు. పక్కనే ఉన్న తాడు సాయంతో నూతిలోకి దూకి.. నీటిలో మునిగిపోకుండా భర్తను పట్టుకుంది.భర్త ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని తెలిసిన ఆ ఇల్లాలు.. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయలేదు. ఆయనను కాపాడుకునేందుకు తన ప్రాణాలను సైతం పణంగా పెట్టింది. ముందు వెనుకా ఆలోచించకుండా 40 అడుగుల లోతైన బావిలోకి దూకి తన భర్తను కాపాడుకుంది. భర్త ప్రాణాలు కోసం భార్య సాహసం చేసిన ఈ ఘటన కేరళ లోని ఎర్నాకులం జిల్లా పిరవోమ్ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పిరవోమ్ పట్టణానికి చెందిన రమేశన్ (64), పద్మ (56) దంప తులు.. తమ ఇంటి పెరడులోనే మిం ˇయాలు సాగుచేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం రమేశన్ చెట్టుపైకి ఎక్కి మిరియాలను కోస్తున్నాడు.అయితే, అతడు నిలబడి ఉన్న నిచ్చెన తూగిపోవడంతో అదుపు తప్పి చెట్టు పక్కనే ఉన్న 40 అడుగుల లోతైన బావిలో పడిపోయాడు. బావిలో పడిన వెంటనే భారీ శబ్దం రావడంతో ఇంటి లోపలి ఉన్న భార్య పద్మ (56) ఈ విషయం గ్రహించి సహాయం కోసం పెద్దగా కేకలు వేసింది. వెంటనే భర్తను కాపాడుకునేందుకు ఒక తాడు పట్టుకుని చాకచక్యంగా బావిలోకి దూకింది. ఆయన నీటిలో మునిగిపోకుండా చేతిని పట్టుకుని వేలాడింది. బావిలో ఆ దంపతులు చాలా సేపు అలాగే ఉండిపోయారు.దాదాపు 40 నిమిషాల తర్వాత రెస్క్యూ సిబ్బంది అక్కడకు చేరుకుని వారిని రక్షించారు. బావిలోకి వలను వేసి.. ముందు రమేశన్‌ను బయటకు తీసుకొచ్చారు. ఆ తర్వాత పద్మను బయటకు లాగారు. రెస్క్యూ బృందం బావిలోకి దిగేందుకు ప్రయత్నించగా.. పద్మ వారిని వారించి, తానే స్వయంగా భర్తను అమాంతం ఎత్తి వలలో కూర్చోబెట్టింది. ఇద్దరికీ స్వల్ప గాయాలు కావడంతో చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. బావిలో ఐదు అడుగుల మేర నీళ్లు ఉన్నట్టు అగ్నిమాపక సిబ్బంది అన్నారు. అయితే, భర్త ప్రాణాలను కాపాడేందుకు ధైర్య సాహసాలతో వ్యవహరించిన పద్మపై ప్రశంసలు కురుస్తున్నాయి. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమె బావిలోకి దూకడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.స్థానిక అగ్నిమాపక విభాగం అధికారి ప్రఫుల్ మాట్లాడుతూ.. బావిలో ఉన్న పద్మను అంతా బాగానే ఉందా అని అడిగిమాని అన్నారు. “ఎవరూ దిగాల్సిన అవసరం లేదని, దానికి బదులుగా వల పంపమని ఆమె మాకు చెప్పారు.. దీంతో మేము వలను దించాం... ఆమె మొదట రమేశన్‌ను వలలోకి చేర్చడానికి సహాయం చేశారు.. మేము ఆయన్ను పైకి లాగిన తర్వాత ఆమె పైకి వచ్చారు.. తాడుతో 40 అడుగుల బావిలోకి దిగడం వల్ల ఆమె చేతులకు గాయాలయ్యాయి.. కానీ పద్మ చేసిన సాహసోపేతమైన చర్యను పూర్తిగా అభినందించాలి” అని అన్నారు

## జాగ్రత్త.. ఈ యాప్ మీ మొత్తం సమాచారాన్ని లాగేస్తుంది.. డీప్‌సీప్ వెబ్‌సైట్‌లో రహస్య కోడ్..





**చైనా-నవభూమి:** చైనా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ సంస్థ డీప్ సీక్ యావత్ ప్రపంచాన్ని తన టెక్నాలజీతో వణికిస్తోంది. చాలా తక్కువ ఖర్చుతో ఛాట్ జీపీటీతో సమానమైన ఫీచర్స్‌ను అందిస్తూ తక్కువ కాలంలో సూపర్ పాపులర్ అయిన డీప్‌సీక్ యాప్‌పై ప్రపంచ దేశాలో ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆ యాప్ భద్రతా ప్రమాణాలను పాటించదని, వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తోందని అనుమానిస్తున్నాయి. ఆ అనుమానాలను నిజం చేస్తూ తాజాగా ఓ సంచలన విషయం బయటకు వచ్చింది. డీప్‌సీక్ వెబ్‌సైట్‌లో వినియోగదారుల లాగిన్ సమాచారాన్ని %--%చైనా మొబైల్ కు పంపగల కోడ్‌ను భద్రతా పరిశోధకులు తాజాగా కనుగొన్నారు.చైనా మొబైల్- అనేది ఆ దేశ ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ సంస్థ. ఈ సంస్థకు అమెరికాలో కార్యకలాపాలు నిర్వహించే అధికారం లేదు. అయితే ఈ డీప్‌సీక్ యాప్‌ను ఇటీవల అమెరికాలో అత్యధిక మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ యాప్ వ్యక్తిగత, సున్నిత వ్యాపార సమాచారాన్ని బహిర్గతం చేస్తుందని, చైనాకు నిఘా డేటాను పొందే అవకాశం కల్పిస్తుందని నిపుణులు అనుమానిస్తున్నారు. జాతీయ భద్రతా సమస్యల దృష్ట్యా చైనా మొబైల్‌ను అమెరికా ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ ) 2019లో నిషేధించింది. అప్పటి నుంచి చైనా మొబైల్ అమెరికా కార్యకలాపాలకు దూరంగా ఉంది. తాజాగా డీప్‌సీక్ వెబ్ లాగిన్ సిస్టమ్‌లో చైనా మొబైలకి లింక్ అయి ఉన్న కోడ్‌ను నిపుణులు కనుగొన్నారు.ఉత్తర అమెరికాలో నిర్వహించిన ఈ పరీక్షల్లో డేటా బదిలీ అయినట్టు బయటపడనప్పటికీ, భవిష్యత్తులో కావాల్సిన వ్యక్తుల డేటాను చైనాకు పంపే అవకాశాన్ని నిపుణులు తోసిపుచ్చడం లేదు. కాగా, నిపుణులు ప్రస్తుతానికి వెబ్ వెర్షన్‌పై మాత్రమే దృష్టి పెట్టింది. యాప్ స్టోర్‌లలో అందుబాటులో ఉన్న డీప్‌సీక్ మొబైల్ యాప్‌పై మాత్రం ఇంకా ఎలాంటి పరిశీలనలూ జరగలేదు. డీప్‌సీక్, టిక్‌టాక్ కంటే పెద్ద ప్రమాదకారి అని, ఎందుకంటే ఏఐ ఛాట్‌బాట్‌లో వినియోగదారుల సున్నితమైన సమాచారం ఎక్కువగా ఉండవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు దేశాలు డీప్‌సీక్‌పై నిషేధాలకు సిద్ధమవుతున్నాయి.

## రూపాయి పతనం.. ఆర్బీఐ సమీక్ష.. నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..



**న్యూఢిల్లీ-నవభూమి:** డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, చైనా, అమెరికా వాణిజ్య యుద్ధాలు స్టాక్ మార్కెట్ మదుపర్లను ఆందోళన పెడుతున్నాయి. మరోవైపు శుక్రవారం ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ అంశాలు బయటకు రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు కనిపిస్తున్నప్పటికీ పై అంశాల కారణంగా దేశీయ సూచీలు నష్టాల్లోకి జారిపోయాయి. సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి.బుధవారం ముగింపు (78, 271)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 200 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడుతోంది. ప్రస్తుతం ఉదయం 10:10 గంటల సమయంలో 151 పాయింట్ల నష్టంతో 78, 120 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 55 పాయింట్ల నష్టంతో 23, 641 వద్ద కొనసాగుతోంది. మరోవైపు రూపాయి రోజు రోజుకూ క్షీణిస్తోంది. నేటి ట్రేడింగ్‌లో రూపాయి మరో 12 పైసలు తగ్గి 87.55కు పడిపోయింది.సెన్సెక్స్‌లో అబాట్ ఇండియా, మెట్రోపోలిస్, సోనా బీఎల్‌డబ్ల్యూ, అల్కెమ్ ల్యాబ్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. పేజ్ ఇండస్ట్రీస్, మాక్రోటెక్ డెవలపర్స్, బీఎస్ఈ లిమిటెడ్, మ్యాక్స్ హెల్త్‌కేర్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 92 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 31 పాయింట్ల నష్టంతో ఉంది.



## వాణిజ్య పోరుకు తెర తీసిన ట్రంప్

డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ముందు నుంచీ ప్రకటించినట్టుగానే ప్రపంచ వాణిజ్య పోరుకు తెర తీశాడు. తన పన్నులు వ్యతిరేకించే విదేశమైనా లేక అమెరికాలో ఉన్న కంపెనీ అయినా సరే వారంతా చైనా అదుపులో ఉన్నట్లే అన్నాడు. ఇది రాసిన సమయంలో చెప్పిన మాటలకు, పాఠకులకు చేరే సమయానికి మార్పులు, విస్తరణ జరిగే రీతిలో ట్రంప్ వేగం కనిపిస్తోంది. కెనడా, మెక్సికోల మీద విధించిన పన్నుల అమలు కొంత కాలం వాయిదా వేస్తామనటంతో పాటు 'ఐరోపా మీద త్వరలో విధిస్తా, వారు అమెరికా పట్ల భయంకరంగా వ్యవహరిస్తున్నారు, లాభాలకు ఒక అవకాశంగా తీసుకున్నారు, చైనా మీద ప్రకటించిన మొత్తాన్ని పెంచుతా' అన్నాడు. స్వంత జనాలు, కంపెనీలతో పాటు ప్రపంచ వృద్ధికి నష్టం. అమెరికా పలుకుబడికి దెబ్బ అన్న అనేక మంది ఆర్థికవేత్తల హెచ్చరికలను ఖాతరు చేయటం లేదు. కెనడా, మెక్సికోలపై 25 శాతం, చైనా వస్తు దిగుమతుల మీద పది శాతం పన్ను విధిస్తూ ఫిబ్రవరి ఒకటవ తేదీన ఉత్తర్వులు జారీ చేశాడు. ఇప్పటి వరకు వెల్లడైన వైఖరులను చూస్తే అదిరించి బెదిరించి దారికి తెచ్చుకోవటమే ఎత్తుగడ కనిపిస్తోంది. పన్నులను వ్యతిరేకిస్తున్న వారు ఎవరైనా కుహనా వార్తల వాల్‌స్ట్రీట్ జర్నల్, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే (హెడ్జ్ ఫండ్స్) వారు లేదా సంస్థలు చైనా అదుపుల్లో ఉన్నట్లే అన్నాడు. తన నిర్ణయాలకు అద్భుత స్పందన వస్తున్నదని చెప్పుకున్నాడు. ఇతర దేశాలకు రాయితీల రూపంలో అమెరికా లక్షల కోట్ల డాలర్లు నష్టపోతున్నదన్నాడు. జనాలకు ఆర్థికంగా కొంత నొప్పి కలగవచ్చుగానీ అమెరికా ప్రయోజనాలకు ఆ మాత్రం భరించక తప్పదన్నాడు. దక్షిణాఫ్రికా భూములను గుంజుకుంటున్నదని, కొన్ని సామాజిక తరగతుల పట్ల చెడుగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ఆ దేశానికి రానున్న రోజుల్లో నిధులు నిలిపివేస్తామని, గతంలో ఇచ్చిన వాటి మీద దర్యాప్తు చేస్తామని చెప్పాడు.ఖండనలతో పాటు యావత్ ప్రపంచం అప్రమత్తమై ఎలా ఎదుర్కోవాలా అన్న శోధనలో పడింది. అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ నిరోధానికి జాతీయ అత్యవసర పరిస్థితిని ట్రంప్ ప్రకటించాడు. కృత్రిమ సింథటిక్, నల్లమందుతో తయారు చేసే నొప్పి నివారణ, మత్తు మందును ఫెంటానిల్ అని పిలుస్తున్నారు. దీన్ని ఔషధంగా వినియోగించటానికి అనుమతి ఉంది. మాదక ద్రవ్యంగా కూడా వినియోగిస్తున్నారు. అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ అమెరికాలో లక్షల మంది ప్రాణాలు తీసిందని అధ్యక్ష భవన మీడియా కార్యదర్శి కారోలిన్ లీవిట్ ఆరోపించారు. డోనాల్డ్ ట్రంప్ అంటే అమెరికా, అమెరికా అంటే ట్రంప్ అన్నట్లుగా పరిస్థితి తయారు కావటంతో కొంత మంది ఇప్పుడు 'ట్రంపెరికా' అని పిలుస్తున్నారు. తాము చర్చలను తప్ప ఘర్షణను కోరుకోలేదని, కానీ ప్రతికూల చర్యలకు పూనుకోక తప్పటంలేదని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షియిన్‌బామ్ ఎక్స్ ద్వారా ప్రకటించారు. మెక్సికో ప్రయోజనాల రక్షణకు అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలని తమ ఆర్థిక మంత్రిని కోరినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల ముఠాలతో మెక్సికో ప్రభుత్వం కుమ్మక్కు అయినందునే తాము పన్నులు విధించాల్సి వస్తోందంటూ అధ్యక్ష భవనం చెప్పిన సాకును ఆమె ఖండించారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే ఏఏ వస్తువులను లక్ష్యంగా చేసుకోవాలో ఇంకా వెల్లడించలేదు. స్వతంత్ర మెక్సికో చరిత్రలో జరిగిన అతి పెద్ద దాడులలో ఇదొకటని, అమెరికా-కెనడా-మెక్సికో కుదుర్చుకున్న ఒప్పందానికి ఇది విరుద్ధమని పాలక పార్టీ నేత రికార్డో, ఆర్థిక మంత్రి ఎబ్రార్డ్ ప్రకటించాడు. తాము నష్టపడతామని, వారికీ అదే జరుగుతుందన్నారు. ప్రస్తుతం అమెరికాకు ఎగుమతుల్లో చైనాతో మెక్సికో పోటీ పడుతోంది. మూడో వంతు మెక్సికో జిడిపి అమెరికాకు ఎగుమతులపై ఆధారపడి ఉంది. ఎగుమతి, దిగుమతుల్లో మెక్సికో వాణిజ్య మిగుల్లో ఉంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే పంది మాంసం, జున్ను, వ్యవసాయ ఉత్పత్తులు, ఉక్కు, అల్యూమినియం వస్తువుల మీద ఐదు నుంచి 20 శాతం వరకు పన్నులు విధించాలని ఆలోచిస్తున్నది. బీరు, వైన్, పండ్లు, పండ్ల రసాలతో సహా అమెరికా నుంచి వచ్చే వస్తువులపై 25 శాతం పన్ను విధించనున్నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడేవ్ ప్రకటించాడు. తొమ్మిది వేల కిలోమీటర్ల దూరం ఉన్న సరిహద్దులో ఇరు దేశాల వాణిజ్య లావాదేవీలు రోజుకు రెండున్నర బిలియన్ల డాలర్ల మేర జరుగుతున్నాయి. పన్నుల విధింపు తమ మీద ఆర్థిక యుద్ధం ప్రకటించటం, రెండు దేశాల మధ్య ఉన్న చారిత్రక బంధాన్ని ఉల్లంఘించటమే అంటూ దీన్ని తాము, కెనడియన్లతో కలసి ప్రతిఘటిస్తామని బ్రిటీష్ కొలంబియా ప్రధాని డేవిడ్ ఇబై ప్రకటించాడు. డాలర్‌కు డాలర్ అన్న పద్ధతిలో దెబ్బ తీస్తామని కెనడాలోని ఓంటారియో రాష్ట్ర నేతలు చెప్పారు. తమ మీద అడ్డగోలుగా పన్ను విధిస్తే గట్టిగా ప్రతిస్పందిస్తామని ఐరోపా యూనియన్ ప్రతినిధి వ్యాఖ్యానించాడు.ట్రంప్ చర్యను ఖండిస్తూ చర్చలకు ద్వారాలను తెరిచే ఉంచామని చైనా వాణిజ్య, ఆర్థిక మంత్రిత్వ శాఖలు ప్రకటించాయి. ప్రపంచ వాణిజ్య సంస్థలో పన్నుల విధింపును సవాలు చేస్తామని ప్రకటించాయి. ఫెంటానిల్ అమెరికా సమస్య. దాని మీద ఏ చర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామని చైనా స్పష్టం చేసింది. తాము ఇప్పటికే అమెరికాకు సహకరిస్తున్నామని, గణనీయమైన ఫలితాలు కూడా వచ్చాయన్నారు. ట్రంప్ పన్నులు చైనా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ కాదని వాణిజ్య రంగ నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆర్థిక రంగం మీద అమెరికా పన్నులు ఎలాంటి ప్రభావితం కలిగిస్తాయో అన్న ఆందోళన చెందుతున్నట్లు జపాన్ ఆర్థిక మంత్రి కాటో చెప్పాడు. తమ మీద ప్రభావం ఎలా ఉంటుందో చూసి తగిన చర్యలు తీసుకుంటామన్నాడు. మెక్సికోలో ఉత్పత్తి కేంద్రాలున్న దక్షిణ కొరియా కంపెనీల మీద ఎలాంటి ప్రభావం పడుతుందో సన్నిహితంగా గమనించాలని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు చోరు శాంగ్ మోక్ ప్రభుత్వ సంస్థలను ఆదేశించాడు. కొన్ని కంపెనీలు అమెరికాలో ఉత్పత్తి జరపాలని ఆలోచిస్తున్నాయి. పిజా, కార్ల ధరలు పెరుగుతాయి సిద్ధంగా ఉండండి అంటూ అమెరికా సెనెట్‌లో ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ సెనెటర్ చార్లెస్ షుమర్ హెచ్చరించాడు. కార్ల విడి భాగాల దిగుమతులపై పన్ను విధించి ధరలు పెరిగేందుకు దోహదం చేయవద్దని అమెరికన్ ఆటోమోటివ్ పాలసీ మండలి అధ్యక్షుడు మాట్ బ్లంట్ కోరాడు. పరిణామాలు, పర్యవసానాలను ఎదుర్కొనేందుకు భారత్‌తో సహా వర్ధమాన దేశాలన్నీ సిద్ధం కావాలని కోటక్ మహీంద్ర బ్యాంక్ స్థాపకుడు ఉదరు కోటక్ కోరారు. తమకు నష్టం చేసే దేశాలన్నింటి మీద పన్నులు వేస్తానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా వస్తువులను అన్యాయంగా భారత్ అడ్డుకుంటున్నదని ఆరోపించాడు.ట్రంప్ పన్నులతో జరిగేదేమిటి అన్న చర్చ ఎన్నికలకు ముందే ప్రారంభమైంది. బస్తీ మే సవాల్ అంటూ అన్ని దేశాల మీద తొడగొట్టిన కారణంగా మిగతా దేశాలన్నింటికీ కలిపి ఎంత నష్టం జరుగుతుందో ఒక్క అమెరికాకు అంత ఉంటుంది. ఏ ఏ వస్తువుల మీద పన్నులు విధిస్తారు,


# కేంద్రీకరణ వల్ల ప్రమాదాలు




ఆధునిక భారతదేశంలో ప్రజల మనస్సుల్లో రెండు రకాల జాతీయ చైతన్యం ఉంటుందని, అందులో ఒకటి భాషా-ప్రాంతీయ జాతీయత-అంటే ఒక బెంగాలీగానో తమిళుడిగానో, ఒక గుజరాతీగానో, ఒక ఒడియాగానో-రెండవది యావత్ భారతదేశానికీ చెందిన భారత జాతీయతగా ఉంటాయని ప్రముఖ మార్క్సిస్టు పండితుడు లేటు అమలేందు గుహా ఎవ్వరూ కాదనలేని విధంగా వాదించారు. ఈ ద్వంద్వ స్వభావాన్ని గుర్తించి, ఆమోదించడం అవసరమని, ఈ రెండింటిలో ఏ ఒక్కదానిపైనో అతిగా నొక్కి రెండవదానిని విస్మరిస్తే చాలా ప్రమాదకరంగా ప్రతిస్పందనలు వస్తాయని ఆయన చెప్పాడు. అతిగా కేంద్రీకరణకు పూనుకోవడం అంటే విశాల భారత జాతీయత మీదనే ఎక్కువగా నొక్కడం అవుతుంది. అది దానికి వ్యతిరేకంగా ప్రతిచర్యలకు దారి తీస్తుంది. అది ప్రాంతీయ వేర్పాటువాదానికి, ఒక్కోసారి ఈ దేశం నుండే విడగొట్టుకోవాలనే ధోరణికి దారితీసి దేశ సమైక్యతకే ముప్పు తెస్తుంది.ఇందిరా గాంధీ హయాంలో జరిగిన కేంద్రీకరణ-అందులో హిందూత్వ-నయా ఫాసిస్టు లక్షణాలేమీ లేవు-1980లలో అస్సాం వేర్పాటువాదానికి దారితీసిన నేపథ్యంలో అమలేందు గుహా తన వ్యాసాన్ని రచించారు. ఇప్పుడు నయా ఫాసిస్టు కేంద్రీకరణ మన ముందు అత్యంత దిగ్భ్రాంతికర వేగంతో ఆవిష్కరించబడుతున్న నేపథ్యంలో మళ్ళీ అటువంటి వేర్పాటువాద ప్రమాదమే దాని వెనుక పొంచివుంది.ఫాసిజం ఎక్కడ ఏయే ప్రత్యేకతలతో ఉన్నప్పటికీ, అనివార్యంగా కేంద్రీకరణతో ముడిపడి వుంటుంది. నిజానికి నాయకుని పట్ల భక్తితో వ్యవహరించే దాని స్వభావం వలన అధికారం యొక్క మూలాలు తల్లకిందులౌతాయి. మామూలుగా ప్రజాస్వామ్యంలో అధికార మూలాలు ప్రజల దగ్గర మొదలౌతాయి. నాయకులంటే ఆ ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరించేవారుగా ఉంటారు. కాని ఫాసిస్టు పాలన ఉన్న చోట నాయకుడు తానే యావన్మంది ప్రజలకీ ప్రతినిధిని అని ప్రకటించుకుంటాడు. ఇక్కడ ప్రజలు అంటే వాస్తవ ప్రజానీకం కాదు. ఒక ఊహాజనితమైన ఉనికి (అది కూడా మొత్తం ప్రజలలో ఒక భాగం మాత్రమే) కలిగి వుంటారు. అంటే ఇక్కడ హిందువులు లేదా ఇంకొక దేశంలో మెజారిటీ జాతిగా ఉండేవారు ఎవరైనప్పటికీ, ప్రజల్లో కొంతమందిని 'పరాయివారు'గా చిత్రించి వారిని మినహాయించి తక్కిన వారందరికీ ఏకైక ప్రతినిధి నాయకుడే ఔతాడు. ఆ నాయకుడే అధికారానికి మూలమూ, కేంద్రమూ కూడా ఔతాడు. ఈ విధంగా నిజమైన అధికారం ఎక్కడి నుంచి పుట్టుకొస్తుందో, ఆ వాస్తవాన్ని తల్లకిందులు చేసేసినప్పుడు అనివార్యంగా అది కేంద్రీకరణ రూపంలో వ్యక్తం ఔతుంది. అందుచేత ఎన్డీయే ప్రభుత్వం ముందెన్నడూ లేని విధంగా చాలా ఎక్కువగా వనరులను, అధికారాన్ని కేంద్రీకరించడం ఆశ్చర్యాన్ని కలిగించదు.నయా ఉదారవాదంతోబాటే కేంద్రీకరణ కూడా సాగుతుంది. స్వల్ప సంఖ్యలో ఉండే కార్పొరేట్-ఫైనాన్స్ గుత్తాధిపతులు నయా ఉదారవాద వ్యవస్థలో పెత్తనాన్ని చెలాయిస్తారు. తమకు అన్ని విధాలా లొంగివుండే ప్రభుత్వం చేతుల్లో అధికారాలు, వనరులు అన్నీ కేంద్రీకరించబడి వుండాలని వారు కోరుకుంటారు. ఐతే కార్పొరేట్-నయా ఫాసిస్టు కూటమి ఏర్పడడంతో, నయా ఉదారవాదం సంక్షోభంలో పడినప్పుడు, ఈ కేంద్రీకరణ క్రమం మరింత ఎక్కుగా బలపడుతుంది.ఇక్కడ ఎక్కువ వివరాల్లోకి పోనవసరం లేదు. పాత అమ్మకపు పన్ను స్థానంలో ప్రవేశపెట్టిన జిఎస్‌టి వనరుల కేంద్రీకరణకు స్పష్టమైన ఉదాహరణ. రాజ్యాంగంలో ఈ అమ్మకపు పన్ను అనేది రాష్ట్రాలకు ప్రధాన ఆదాయ వనరుగా పరిగణించబడింది. రాష్ట్రాలకు వచ్చే ఆదాయంలో దాదాపు 80 శాతం అమ్మకపు పన్ను ద్వారానే సమకూరేది. దాని స్థానంలో జిఎస్‌టి విధించినప్పుడు ముందుకు తెచ్చిన వాదనలు బూటకమైనవే అయినా, వాటికి నయా ఉదారవాదం అండ ఉంది. విలువ ఆధారిత పన్ను (వ్యాట్)-ఇదే తర్వాత జిఎస్‌టి అయింది-విధిస్తే అప్పుడు పన్ను మీద పన్ను విధించే పరిస్థితి ఉండదని, అంతేగాక, ప్రతీ వస్తువు మీదా దేశమంతటా ఒకే రేటులో పన్ను విధిస్తే దాని వలన జాతీయ మార్కెట్ అంతా ఐక్యంగా రూపొందుతుందని దీనిని సమర్ధించినవారు వాదించారు. ఇలా దేశమంతటా ఒకే రేటు పన్ను విధించడానికి వేరు వేరు రాష్ట్ర ప్రభుత్వాల నుండి పన్ను విధించే అధికారాన్ని వేరే ఒక సంస్థకు అప్పగించాలని, రాష్ట్ర ప్రభుత్వాలు పన్ను విధించే తమ అధికారాలను ఆ సంస్థకు కట్టబెట్టాలని వారు చెప్పారు. ఆ సంస్థే జిఎస్‌టి కౌన్సిల్. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలతోబాటు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రాతినిధ్యం కలిగివుంటుంది.జిఎస్‌టిని సమర్ధిస్తూ చేసిన వాదనలు బూటకం అని చెప్పడానికి అమెరికా ఉదాహరణ చాలు. ప్రపంచంలోని అతి పెద్ద పెట్టుబడిదారీ దేశం అమెరికా. అక్కడ పన్ను రేట్లు రాష్ట్రాలను బట్టి మారుతూ వుంటాయి. అంటే అక్కడ సమాఖ్యతత్వం అమలు అవుతోందన్నమాట. అంతమాత్రాన అమెరికాలో ఏకీకృతమైన మార్కెట్ లేదని ఎవరూ అనలేరు. అలాగే వేర్వేరు రాష్ట్రాలలో వేర్వేరు పన్ను రేట్లు ఉండడం అమెరికా బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఆటంకం కాలేదు.జిఎస్‌టి అంటే రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన అధికారాన్ని అవి ఒదులుకోవడమే. ఐతే అలా ఒదులుకోడానికి ఒక హామీ ఇచ్చి రాష్ట్రాలను ఒప్పించారు. జిఎస్‌టి అమలు మొదలైన సంవత్సరం నుండి పన్ను ఆదాయంలో ఆ యా రాష్ట్రాలకు కలిగే వృద్ధి గనుక 14 శాతం కన్నా తక్కువ ఉంటే ఆ కొరవను ఐదేళ్ళపాటు కేంద్రం భర్తీ చేస్తుందన్నదే ఆ హామీ. నిజానికి జిఎస్‌టి అమలులోకి వచ్చిన తర్వాత కాలాన్ని ఆ ముందు కాలంతో పోల్చుకుంటే రాష్ట్ర జిఎస్‌టి (ఎస్‌జిఎస్‌టి) నుండి వచ్చే ఆదాయం, కేంద్రం నుండి వచ్చే నష్ట పరిహారం కలిపి పెరిగిన రేటు కన్నా జిఎస్‌టి ద్వారా వచ్చిన ఆదాయం పెరిగిన రేటు ఎక్కువగా ఉంది. అంటే జిఎస్‌టి వర్తించే సరుకుల మీద పాత విధానం ప్రకారమే రాష్ట్రాలు పన్నులు విధించివుంటే వాటికి ఎక్కువ ఆదాయం లభించి వుండేదన్నమాట. కేంద్రం ఇచ్చే నష్టపరిహారాన్ని కలుపుకున్నా, ఇంకా రాష్ట్రాలు నష్టపోతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా రాష్ట్రాలు తమకు రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కును కోల్పోయాయి. ఇప్పుడు కేంద్రం ముందు అడుక్కు తినేవాళ్ళుగా మిగిలిపోయాయి. ఫెడరల్ స్వభావానికి ఇది తీవ్ర విఘాతం.రణతోబాటు అధికారాల కేంద్రీకరణ కూడా సాగుతోంది. ఇందుకు కేంద్రం నియమించే గవర్నర్లు ఒక సాధనంగా ఉపయోగపడుతున్నారు. నమ్మకమైన హిందూత్వవాదులో, లేకపోతే కేంద్రం చెప్పు చేతల్లో మెలిగే అధికారులో మాత్రమే ఈ మధ్య గవర్నర్లుగా నియమించబడుతున్నారు. దీనిని మొదట్లో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. గవర్నరు పదవి అనేది గౌరవ సూచకమైనదని, నామక: అధికారాలు మాత్రమే ఉంటాయని, ఆ పదవిలో రిటైరైన రాజకీయ నాయకులనో, అధికారులనో నియమించడం వలన పెద్ద ప్రమాదం ఏమీ లేదని అనుకున్నారు. కాని ఈ మధ్య కాలంలో గవర్నర్లు అన్ని వ్యవహారాల్లో వేలు పెడుతూ ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వపు కార్యకలాపాలకు ఆటంకంగా తయారౌతున్నారు.

గవర్నర్లు ఈ విధంగా వ్యవహరిస్తున్న ఒక కీలకమైన రంగం విశ్వవిద్యాలయాలు. ఇక్కడ గవర్నర్లు చాన్సలర్లుగా వ్యవహరిస్తారు. అదొక గౌరవపూర్వకమైన హోదాయే. ఆ హోదాలో గవర్నరు వైస్ చాన్సలర్లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేస్తారు. కాని ఇప్పుడు వైస్ చాన్సలర్ల నియామకం విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా గవర్నర్లే తమకు నచ్చినవారిని నియమిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం నియమించే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌లో అందరూ కేంద్రానికి విశ్వాసంగా మెలిగేవారే ఉంటారు. ఆ సంస్థ ఇటీవల కొన్ని మార్గదర్శక సూత్రాలను ప్రతిపాదించింది. అవి అమలైతే దేశంలో ఉన్నత విద్య చాలా తీవ్రంగా దెబ్బ తింటుంది. ఐతే ఇక్కడ ఒక్క విషయాన్ని మాత్రమే తీసుకుందాం. ఆ మార్గదర్శకాలలో రాష్ట్రాల యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్లను నియమించడంలో రాష్ట్రాలకు ఏ పాత్రా లేకుండా పోయింది.ఇంతవరకూ అమలులో ఉన్న పద్ధతి ప్రకారం వైస్ చాన్సలర్‌ను నియమించడానికి ముగ్గురు సభ్యులతో కూడిన ఒక సెర్చ్ కమిటీని ఏర్పాటు అవుతుంది. ఆ కమిటీలో యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఇద్దరు ఉంటారు. ఒకర్ని చాన్సలర్, అంటే గవర్నర్ నియమిస్తారు. మామూలుగా అయితే ఈ విషయంలో గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తారు. కాని ఇప్పుడు యుజిసి మార్గదర్శకాల ముసాయిదా ప్రకారం ముగ్గురు సెర్చ్ కమిటీ సభ్యులలో ఒకర్ని యుజిసి, ఒకర్ని గవర్నర్, ఒకర్ని యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియమిస్తారు. గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాల్సిన పనే లేదు. అంటే వైస్ చాన్సలర్ నియామకంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి పాత్రా లేదు. ఆ యూనివర్సిటీలకు నిధులు మాత్రం రాష్ట్రమే సమకూర్చాలి. వైస్ చాన్సలర్‌ను మాత్రం యుజిసి రూపంలోను, గవర్నర్ రూపంలోను కేంద్రమే నిర్ణయిస్తుంది.ఉన్నత విద్యా రంగంలో కేంద్రం రాష్ట్రాలమీద పగ సాధిస్తున్న రీతిలో కేంద్రీకరణకు పాల్ప ఓడుతోంది.రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుం ఓడా గవర్నర్లు స్వతంత్రంగా వ్యవహరించడం అనేది రాజ్యాంగంలో పేర్కొన్నదానికి, రాజ్యాంగ స్ఫూర్తికి కూడా పూర్తి విరుద్ధం. కేంద్ర ప్రభుత్వం చెప్పినట్టల్లా వ్యవహరిస్తూ గవర్నర్లు రాజకీయ వ్యవస్థను కేంద్రీకరణ వైపు వేగంగా నెడుతున్నారు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వం మీద పెత్తనం చెలాయించడం ద్వారా గవర్నర్లు ప్రజల ఆదేశాన్ని తృణీకరిస్తున్నారు. ఎన్నికల ద్వారా నియామకం కాని గవర్నర్ ఎన్నికైన ప్రభుత్వాన్ని, దాని నిర్ణయాలను కాదని స్వతంత్రంగా వ్యవహరించడం అంటే అది ప్రజాస్వామ్యం మీద దాడి అవుతుంది. ఈ విధమైన దాడి కొనసాగితే దానికి ప్రతిచర్యగా వచ్చే పరిణామాలు దేశ స్థిరత్వాన్నే ప్రమాదంలో పడవేస్తాయి.కేంద్రం, రాష్ట్రాల నడుమ వనరులను, అధికారాలను వేరు చేసి వుంచడంలో రాజ్యాంగం చాలా శ్రద్ధ చూపింది. ఒక స్వతంత్రమైన ప్రతిపత్తి ఉన్న ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పరచడం ఈ సమతూకాన్ని పాటించడం కోసమే. ఆధునిక భారతదేశ ప్రజల ద్వంద్వ జాతీయ చైతన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఏర్పాటు చేశారు. కేంద్రీకరణ అంటే రాష్ట్ర ప్రభుత్వాలను అణచివేయడం. అంటే భాషా-ప్రాంతీయ చైతన్యానికి విలువనివ్వకుండా నిరాకరించడమే. రాజ్యాంగపు ఈ స్ఫూర్తిని ఉల్లంఘించడం వలన చాలా తీవ్ర పరిణామాలు జరుగుతాయి. కాని ముందుచూపు లోపించిన ఈ కేంద్ర ప్రభుత్వానికి ఆ ప్రమాదాలేవీ కనిపించడం లేదు.

# తొక్కిసలాట మరణాలకు కారణాలు ఏమిటి?




ఈ మధ్య ఒక పత్రికలో 'దేవుడి అరెస్టు' అని ఒక మాట చదివి మొదటి క్షణంలో ఆశ్చర్యపోయాను. రెండో క్షణంలో, అంతాశ్చర్యం ఎందుకూ? అంతే మరి, అనుకున్నాను. తన గురించి, మానవులు అలా ఎందుకు అనుకుంటారో దేవుడికి తెలీదా? వైకుంఠంలో నించి కిందకి చూడడా? 'వైకుంఠం! వైకుంఠం!' అనుకుంటూ ఎన్నెన్ని దండుల దండుల మానవులు ఆ వైకుంఠం గుడికి వస్తున్నారో, ఇంకా ఇంకా రావాలనుకుంటున్నారో, దేవుడు చూడడా? అందరూ పచ్చి భక్తులు! పండు భక్తులు! ఆడా, మొగా! సుఖంగా ఇళ్ళల్లో ఉండకుండా వైకుంఠం కోసమే, అందులో ఉన్న దేవుడి దర్శనం కోసమే బయల్దేరి, దారిలో తోటి భక్త జనం వత్తిళ్ళతో కాళ్ళు కదలక, ఎలాగో భక్తి గీతాలతో దేహాల్ని ఈడ్చుకుంటూ ముందుకే, దేవుడి కోసమే వస్తున్నారు కదా? ఆ భక్తులు కనపడడం లేదా దేవుడికి?దేవుడికి ముందుగా కనబడేది, సాధారణ భక్తులు కాదు. వి.ఐ.పి, వి.వి.ఐ.పి భక్తులు! అంటే వెరీ వెరీ ఇంపార్టెంట్ పర్సన్స్! అలాంటి వారెవరంటే: రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, పెద్ద పెద్ద కోర్టుల జడ్జీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, వాళ్ళ కుటుంబాలూ, బంధుమిత్రులూ, అనుచరులూ, వగైరాలు! వీళ్ళందరూ ప్రత్యేక దర్శనాలకు అర్హులు. స్వామివారు, వీరిని ప్రత్యేక అతిథులుగా, ఆత్మీయ అతిథులుగా, ముఖ్య అతిథులుగా భావించి, దర్శన భాగ్యం కలిగిస్తారు. ఉన్నత హోదాల్లో లేని లక్షలాది సాధారణ భక్తులు మాత్రం క్యూలలో గంటల తరబడి నిలబడి వేచి చూడాలి. దేవుడి ముందు అందరూ సమానమే అంటారు గానీ, అది నిజం కాదు. కొందరు ఎక్కువ సమానులు, కొందరు తక్కువ సమానులు. 300 రూపాయల టిక్కెట్లు కొని ప్రత్యేక దర్శనం పొందేవారూ, 10 వేల రూపాయల టిక్కెట్లు కొని ప్రత్యేక దర్శనం పొందేవారూ, ఏ డబ్బూ లేకపోయినా, మంత్రుల, ఎమ్మెల్యేల సిఫార్సుల ఉత్తరాలతో, ప్రత్యేక దర్శనం పొందేవారూ%-% ఇలా భక్తుల్లో వర్గాలు! విశేషం ఏమిటంటే, ఇక్కడ కుల వివక్ష లేదు. వర్గ వివక్షే! డబ్బున్నవాడికే ప్రత్యేక దైవ దర్శన భాగ్యం!

భక్తిలో డబ్బు పాత్ర గురించి రమణ మహర్షి చెప్పిన అద్వైత వేదాంతానికి లొంగిపోక ముందు, చలం రాసిన చక్కని మాటలు చూడండి! "...మీ దేవుడు మీ డబ్బుకి దాసుడు. మీ నంగి పూజలకీ, స్వార్థ ప్రార్థనలకీ వశుడు. దొంగ భక్త పరాధీనుడు." (శ్రీశ్రీ 'మహాప్రస్థానా'నికి,17%-7-%1940న చలం రాసిన యోగ్యతాపత్రం). అలాగే, ఒకప్పుడు కమ్యూనిస్టు కవిగా పేరొందిన గజ్జెల మల్లారెడ్డి అనే ఆయన కూడా, చక్కటి భావాన్ని కవితాత్మకంగా చెప్పాడు: "తెలుగునాట భక్తి రసం, తెప్పలుగా పారుతోంది! డ్రైనేజీ స్కీములేక, డేంజర్‌గా మారుతోంది!"

ఇటీవలి వైకుంఠ ఏకాదశి సందర్భంగా, వేలాది మంది భక్తులు వైకుంఠ ద్వారం దగ్గిర చేరారు. హఠాత్తుగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు స్త్రీలు నేలకూలి ప్రాణాలు వదిలేశారు! ఆరుగురిలోగానీ, ఆ వేలమందిలో గానీ, హైకోర్టు జడ్జీలో, మంత్రులో, మరో రకం వి.ఐ.పీలో లేరు సుమా! (ఎందుకు లేరు? వాళ్ళూ ఉండాలి%-%అని కాదు నా ప్రశ్న!) ఎంత విషాదం! దేవుడు చూస్తూవుంటే ఎలా జరిగింది అది? పడిపోయిన భక్తురాళ్ళని దేవుడు చప్పున తన అభయహస్తాలతో లేవదియ్యలేడా? భక్తులు విశ్రాంతుల కోసం నడకలు ఆపి పడుకున్నారు నేల మీద%-% అనుకున్నాడా దేవుడు? వాళ్ళు పోతున్నారని గ్రహించి, అభయ హస్తంతో వాళ్ల కళ్ళు తెరిచేలాగ చెయ్యలేడా? అది నిజం కాదు, అన్నీ చెయ్యగలడు! దేవుడు పరమ శక్తిమంతుడు కదా? మరి, ప్రాణాలు పోతుంటే, ఆ ప్రాణాల్ని పట్టి వెనక్కి విసిరికొట్టలేడా? ఆరు కుటుంబాల తల్లుల, భార్యల, మరణాలా? ఏమైపోవాలి ఆ కుటుంబాలు? బిడ్డలేమవుతారు? సామరస్యంగా గడిపే దాంపత్యాలైతే, ఆ భర్తలేమవుతారు? దేవుడికి దైవత్వం ఎక్కడుంది? ఆ ఆరు మరణాలేనా? దాదాపు నలభైమంది భక్తులకు గాయాలట! దేవుడు అభయ హస్తం చాచితే, ఆ భక్తులు ఆస్పత్రి మొహం చూడవలసి ఉండేదా? ఏమిటిది? తనని చూడాలని చచ్చిపోడానికి కూడా సిద్ధపడతారు మనుషులు %-%అని తెలియడం లేదా? ఇది తెలిసే, వాళ్ళని రక్షించకుండా వదిలేశాడా? రాగానే పాదాభివందనాలు చేస్తారని కాళ్ళు చాచుకుని కూర్చున్నాడా? భక్తులకు, ఇళ్ళ నించీ బయల్దేరినప్పుడే తెలుస్తుంది, కిక్కిరిసే జనాల గుంపులోకి దూరబోతున్నామని! కించిత్తు జంకులేదు. చావకుండా ఉన్న జనాలూ, ఇళ్ళల్లోనే ఉన్న జనాలూ, ఏం చెప్పుకుంటున్నారో దేవుడికి తెలుసా? 'చచ్చిపోయిన వాళ్ళు అదృష్టవంతులు! ఎంత అదృష్టం ఉంటే, వైకుంఠ ద్వారం ముందు ప్రాణాలు వొదులుతారు!' అని.ఇంతకీ, ఈ తొక్కిసలాటలో జరిగిన మరణాలకు కారణం ఎవరు? తోసుకొచ్చిన భక్తులా? వారికి అలాంటి నమ్మకం కలిగించిన దేవుడా? దీనికి జవాబు, ఇంకో సినిమా తొక్కిసలాట సంఘటన గురించి చెప్పుకున్నాక ఆలోచిద్దాం! ఆ మధ్య ఎర్ర చందనం దొంగల నాయకుణ్ణి హీరోగా చూపిన ఒక సినిమా చూడడానికి, ఆ హీరో అభిమానులు వేల సంఖ్యలో, ఒక సినిమా హాలుకి ఎగబడి పోయారు. ఆ సినిమాకి, ఆ సమయానికి, ఆ హీరో కూడా వస్తున్నాడనీ, సినిమా హాలుకి దగ్గిర్లోనే ఉన్నాడని తెలిసి, జనాలు గుంపులు గుంపులుగా తోసుకువెళ్ళారు. జనంలో తోపులాట! కదలలేక కిక్కిరిసిన గుంపులు! ఒక తల్లి మరణం! పిల్లవాడికి ప్రాణాపాయం! కొందరికి గాయాలు!

భక్తి

## మాఘ మాసంలోనే అత్యధిక వివాహాలు.. ఎందుకంటే..



మాసాలు పన్నెండు ఉన్నా.. వాటిలో అత్యంత పవిత్రమైనవి శ్రావణం, కార్తీకం, మార్గశిరం, మాఘ మాసాలు. ఈ మాసాలు అత్యంత శ్రేష్టమైనవి. ముఖ్యంగా మాఘ మాసంలో సూర్య భగవానుడిని ఆరాధిస్తే.. అరోగ్యం కుదుట పడుతోంది. అంతేకాదు.. ఈ మాఘమాసం శుభకార్యాలు అనువైన మాసం. ఈ మాసంలో వసంత పంచమి, రథ సప్తమి, భీష్మ ఏకాదశి, శివరాత్రి పర్వదినాలు వస్తాయి.

ఉత్తరాది పుణ్యకాలంలో వచ్చే ఈ మాసంలో శ్రీమహా విష్ణువును పూజిస్తే మంచిదని శాస్త్ర పండితులు చెబుతారు. అలాగే ఈ మాసంలో నదీస్నానం చేస్తే శ్రేష్టమని వారు స్పష్టం చేస్తారు. ఇక ఈ నెలలో వచ్చే మాఘ పౌర్ణమి ఎంతో విశిష్టమైనదంటారు. మాసంలో ఈ ఒక్క రోజు అయినా.. సముద్ర స్నానం చేసి హరిహరాదులను పూజించిన వారికి మోక్షం తప్పక లభిస్తోందని పెద్దలు పేర్కొంటారు.

ఈ మాసం శుభకార్యాలకు నెలవు. ముఖ్యంగా వివాహాలు, అక్షరాభ్యాసాలు, నామకరణాలు, గృహప్రవేశాలు.. ఇలా ఏ శుభకార్యం చేసిన మంచిదంటారు. అంతేకాదు.. ఇతర మాసాలతో పోలిస్తే.. ఈ మాఘ మాసంలో బలమైన మూహూర్తాలు ఉంటాయని శాస్త్ర పండితులు ఉవాచ. ఈ సమయంలో వివాహాలు జరిపిస్తే.. వైవాహిక జీవితం ఆనందంగా సాగుతోందని చెబుతారు. ఈ నేపథ్యంలో ఈ మాసంలో వివాహాలు జరిపేందుకు అత్యధికులు ఆసక్తి చూపిస్తారు.

చదువుల తల్లి సరస్వతి జన్మదినం వసంత పంచమి. అలాగే లోకానికి ప్రత్యక్ష నారాయణుడు అయిన సూర్య భగవానుడు జన్మదినం రథ సప్తమి ఈ మాసంలో వస్తాయి. అలాగే ఈ లోకానికి విష్ణు సహస్ర నామాలను అందించిన పంచమ వేదంలో కృరు వృద్ధుడు భీష్మ పితామహుడు.. ఏకాదశి రోజు శివైక్యం చెందారంటారు. ఇక మాఘ మాసంలో ప్రతి ఆదివారం సూర్య భగవానుడిని ఆరాధిస్తే.. శ్రేయస్కరమని అంటారు.కార్తీక మాసంలో కార్తీక పురాణం ఎలా పటిస్తామో.. అలాగే మాఘ మాసంలో మాఘ పురాణాన్ని 30 రోజుల పాటు పారాయణం చేయాలి. మాఘ మాస మహిమలను వివరించే మాఘ పురాణాన్ని నిత్యం పారాయణం చేయడం వల్ల సకల పాపాలు నశిస్తాయని శాస్త్ర పండితులు వివరిస్తున్నారు.

ఈ మాసంలోనే మహా శివరాత్రి వస్తుంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 26వ తేదీ ఉదయం 9.48 గంటల వరకు త్రయోదశి ఉంది. అనంతరం చతుర్థశి ఘడియలు ప్రారంభమువతాయి. ఇక ఫిబ్రవరి 27వ తేదీ గురువారం ఉదయం 8.43 గంటల వరకు చతుర్థశి తిథి ఉంది. అయితే సూర్యోదయాన్ని తిథిని పరిగణలోకి తీసుకొంటాం. దీంతో ఫిబ్రవరి 27వ తేదీ శివరాత్రి జరుపుకోవాలి. కానీ లింగోద్భవ సమయానికి చతుర్థశి ఉండడం ముఖ్యం కాబట్టి ఫిబ్రవరి 26వ తేదీ బుధవారమే శివరాత్రి అని శాస్త్ర పండితులు సైతం పేర్కొంటున్నారు.




# సౌందర్య ఉత్పత్తుల మార్కెట్లోకి అనన్య బిర్లా



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమార్తె అనన్య బిర్లా సౌందర్య సాధనాల మార్కెట్లోకి ప్రవేశించారు. వేగంగా విస్తరిస్తున్న బ్యూటీ, కాస్మెటిక్స్ విభాగంలో కొత్త వెంచర్ ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. అయితే ఆ వెంచర్ పేరు గాని, పెట్టుబడి వివరాలు గాని వెల్లడించలేదు. ఈ ఏడాది కొత్త బ్యూటీ, పర్సనల్ కేర్ బ్రాండ్లను మార్కెట్‌కు పరిచయం చేయనున్నామని ఆమె తెలిపారు. పర్సనల్ కేర్ ఉత్పత్తుల మార్కెట్ ఏటా 10-11 శాతం వృద్ధితో 2028 నాటికి 3,400 కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనాగా చెబుతున్నారు. మారుతున్న యువత అభిరుచులకు దీటుగా కొత్త తరం బ్రాండ్లను తమ సంస్థ మార్కెట్లో ఆవిష్కరిస్తుందని అనన్య తెలిపారు. అనన్య 17 సంవత్సరాల వయసులోనే మైక్రో లెండింగ్‌లోకి ప్రవేశించారు. ఆమె నిర్వహణలోని స్వతంత్ర మైక్రో ఫిన్ దేశంలోనే రెండో పెద్ద ఎన్‌బీఎఫ్‌సీ-ఎంఎఫ్‌ఐగా ఎదిగింది.

# తెలంగాణ ఫోటోగ్రాఫిక్ సొసైటీ 5 రోజుల వార్షిక ప్రదర్శన

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ ఫోటోగ్రాఫిక్ సొసైటీ తన 5 రోజుల వార్షిక ప్రదర్శన 'గ్యాలరియా 2025'ని నిర్వహిస్తోంది, దీనిలో దాని సభ్యులు సంగ్రహించిన అద్భుతమైన ఛాయాచిత్రాలు ప్రదర్శించబడతాయి. ఈ ప్రదర్శన లక్ష్యం కేవలం ఫోటోగ్రఫీ కళను ప్రదర్శించడమే కాకుండా యువ ఔత్సాహికులలో ఫోటోగ్రఫీ అభిరుచిని రగిలించడం కూడా. ఎగ్జిబిషన్ సంప్రదాయానికి అనుగుణంగా,'గ్యాలరియా 2025'ని వన్యప్రాణులు, ప్రకృతి, ప్రకృతి దృశ్యం, ప్రయాణం, వీధి, పోర్ట్రెయిట్, ఫ్యాషన్ ఫైన్ ఆర్ట్ ఫోటోగ్రఫీ వంటి అనేక రకాల ఫోటోగ్రఫీ శైలులను కవర్ చేసే 40 మంది ఫోటోగ్రాఫర్‌ల పనిని కలిగి ఉంది. అదనంగా, భారతదేశంలోని ప్రముఖ ఫోటోగ్రాఫర్‌ల ద్వారా ఇలస్ట్రేటెడ్ చర్చలు మరియు వర్క్‌షాప్‌లు ఉంటాయి. అన్ని ఈవెంట్‌లు ఉచితం అందరికీ అందుబాటులో ఉంటాయి. ఈ ప్రదర్శన శుక్రవారం, 7 ఫిబ్రవరి 2025, సాయంత్రం 5 గంటలకు, ఫిబ్రవరి 11, మంగళవారం వరకు సాయంత్రం 5 గంటలకు తెరిచి ఉంటుంది. ఈ ప్రదర్శన హైదరాబాద్‌లోని మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్‌లో నిర్వహించబడుతుంది.

# పన్ను నిబంధనల్లో 5 కీలక మార్పులు..




**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర ప్రభుత్వం 2025 పూర్తి స్థాయి బడ్జెట్‌లో మధ్యతరగతి కుటుంబాలకు, వేతన జీవులకు శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. పన్ను చెల్లింపుదారులకు భారీ ఊరట కల్పించింది. కొత్త పన్ను విధానంలో ఇప్పుడు అందరికీ రూ. 12 లక్షల వరకు నో టాక్స్ అని స్పష్టం చేశారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ఇక వేతన జీవులకు అయితే రూ. 12.75 లక్షల వరకు (రూ. 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ మినహాయింపు) టాక్స్ చెల్లించాల్సిన పని లేదని వెల్లడించారు. ఇంకా ఆదాయపు పన్ను నిబంధనల్ని చాలానే మార్చేశారు. ఈ బడ్జెట్లో ఇప్పుడు పన్ను నిబంధనలు ఏమేం మారాయో ఫుల్ లిస్ట్ తెలుసుకుందాం.

**కనీస పన్ను మినహాయింపు పరిమితి పెంపు:**
కొత్త పన్ను విధానంలో కనీస పన్ను మినహాయింపు పరిమితి (బేసిక్ టాక్స్ ఎగ్జెంప్షన్ లిమిట్) రూ. 3 లక్షల నుంచి రూ. 4 లక్షలకు పెంచింది కేంద్ర ప్రభుత్వం. ఇది చాలా మంది గమనించలేదు. గతంలో రూ. 0-3 లక్షల వరకు నో టాక్స్ ఉండగా.. ఇప్పుడు అది రూ. 4 లక్షల వరకు వర్తిస్తుంది. అంటే ఈలోపు ఆదాయంపై ఐటీ రిటర్న్ దాఖలు చేయాల్సిన పని ఉండదని చెప్పొచ్చు. ఈ పన్ను మినహాయింపు పరిమితి పెంచడం వల్ల.. రూ. 12 లక్షలపై ఆదాయంపై టాక్స్ చెల్లించేటప్పుడు టాక్స్ ఆదా అవుతుంది.

**టాక్స్ రిబేట్ పెంపు:**
కొత్త పన్ను విధానంలో టాక్స్ రిబేట్ (పన్ను రాయితీ) గతంలో రూ. 7 లక్షలుగా ఉండగా.. ఇప్పుడు రూ. 12 లక్షలకు పెంచింది కేంద్ర ప్రభుత్వం. అయితే ఇక్కడ టాక్స్ రిటర్న్ ఫైల్ చేస్తేనే రిబేట్ పొందొచ్చనేది గుర్తుంచుకోవాలి.

**పన్ను శ్లాబుల్లో మార్పులు:**
అంతకుముందు కొత్త పన్ను విధానంలో టాక్స్ శ్లాబులు 6గా ఉండగా.. ఇప్పుడు ఏడుకు పెంచింది. కొత్తగా 25 శాతం టాక్స్ శ్లాబ్ తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం. కొత్త శ్లాబులు చూస్తే రూ. 0-4 లక్షల వరకు చూస్తే 0 టాక్స్, రూ. రూ. 4-8 లక్షలపై 5 శాతం, రూ. 8-12 లక్షలపై 10 శాతం, రూ. 12-16 లక్షలపై 15 శాతం, రూ. 16-20 లక్షలపై 20 శాతం, రూ. 20-24 లక్షలపై 25 శాతం, రూ. 24 లక్షలపై 30 శాతం టాక్స్ రేట్లు ఉన్నాయి.

**అప్డేటెడ్ రిటర్న్ డెడ్‌లైన్ గడువు పొడిగింపు:**
టాక్స్‌పేయర్లకు అప్‌డేటెడ్ ఐటీ రిటర్న్ దాఖలు చేసేందుకు గడువును రెట్టింపు చేశారు. అంతకుముందు రెండేళ్ల వరకు గడువు ఉండగా.. ఇప్పుడు 4 సంవత్సరాలకు చేర్చింది.

**టీసీఎస్ లిమిట్ పెంపు:**
విదేశాలకు డబ్బు పంపే వారికి కూడా బడ్జెట్‌లో భారీ ఊరట కల్పించింది కేంద్ర ప్రభుత్వం. టాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (మూలం వద్ద పన్ను వసూలు) పరిమితి పెంచింది. ఇకపై రూ. 10 లక్షల వరకు పంపించినా ఎలాంటి టాక్స్ చెల్లించనవసరం లేదు. ఇదివరకు ఈ లిమిట్ రూ. 7 లక్షలుగానే ఉండేది.

# మీ భార్య అకౌంట్‌కు ప్రతి నెలా డబ్బులు పంపుతున్నారా? ఈ రూల్ తెలుసుకోకపోతే ట్యాక్స్ తప్పదు..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇంటి ఖర్చుల నిమిత్తం లేదా మీ భార్య వ్యక్తిగత అవసరాల కోసం ప్రతి నెల మీ అకౌంట్ నుంచి మీ భార్య ఖాతాకు డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారా? ఆమె ఆ డబ్బులను ఎందుకోసం వాడుతుందో గమనిస్తున్నారా? జాగ్రత్తపడకపోతే మీకు ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం నుంచి పన్ను నోటీసు వచ్చే అవకాశం ఉంది. ప్రతి నెలా మీరు పంపిస్తున్న డబ్బును మీ భార్య వేరే ఎక్కడైనా పెట్టుబడిగా పెడితే, దాని ద్వారా వచ్చే ఆదాయంపై కూడా మీరు పన్ను కట్టాల్సి ఉంటుంది. దీనినే క్లబ్బింగ్ రూల్స్ అంటారు. ఈ క్లబ్బింగ్ రూల్స్ గురించి పూర్తి వివరాలు మీకోసం.. మీరు మీ సంపాదనలో ప్రతి నెలా యూపీఐ ద్వారా మీ భార్యకు డబ్బు పంపిస్తుంటే.. ఆమె ఆ డబ్బులను ఎస్ఐపీ లేదా మ్యూచువల్ ఫండ్లు, షేర్లు, లేదా ఇతర మార్గాల్లో పెట్టుబడి పెట్టి లాభాలు సంపాదిస్తే, ఆ పెట్టుబడుల ద్వారా వచ్చే డివిడెండ్లు, వడ్డీ, లాభాలను కూడా మీ ఆదాయంగా పరిగణనలోకి తీసుకుంటారు. ఆ ఆదాయంపై కూడా పన్ను వేస్తారు. అలా కాకుండా లాభాల మీద వచ్చిన ఆదాయాన్ని కూడా ఆమె మళ్లీ పెట్టుబడిగా మారిస్తే ఆ రెండో దశ ఆదాయాన్ని ఆమెకు చెందిన దానిగా పరిగణిస్తారు. అప్పుడు ఆమె పన్ను కట్టాల్సి ఉంటుంది. కాబట్టి, ప్రతి నెలా మీరు ట్రాన్స్‌ఫర్ చేస్తున్న డబ్బును మీ భార్య ఎలా వినియోగిస్తోందో తెలుసుకోవడం తప్పనిసరి. ఆమె చేసే పెట్టుబడుల గురించి కూడా మీకు తప్పనిసరిగా అవగాహన ఉండాలి. మీ భార్యకు రూ.20 వేలకు మించి యూపీఐ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయకపోవడం మంచిది. అలాగే ఒకవేళ రూ.20 వేలకు మించి ట్రాన్స్‌ఫర్ చేయదలచుకుంటే ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లేదా చెక్కుల వంటి ఇతర మార్గాల ద్వారా చేయడం మంచిది.

# సామాజిక మార్పును ప్రోత్సహిస్తున్న ఎంజీ సేవ, 70,000 మహిళలకు, బాలికలకు సాధికారత కల్పన



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశం, ఫిబ్రవరి, 2025: భారతదేశంలో ఆటోమోటివ్ దృశ్యంలో JSW MG మోటార్ ఇండియా ప్రసిద్ధి చెందిన పేరు. ఇది తమ ఫ్లాగ్ షిప్ కార్యక్రమం, MG సేవ' ద్వారా సామాజిక మార్పును ప్రోత్సహిస్తోంది. కంపెనీ యొక్క మొదటి కారు ప్రారంభమవడానికి ముందే ప్రారంభమైన ఎంజి సేవ సంప్రదాయబద్ధమైన హద్దులను మార్చే సామాజిక ఉన్నతి యొక్క కలను చిహ్నంగా నిలుస్తుంది. బాలికల చదువుకు మరియు మహిళల సాధికారతకు ప్రత్యేకమైన ప్రాధాన్యతనిస్తూ ఎంజి సేవ విద్య మరియు పరిశుభ్రతలను పొందడంలో ఉన్న అంతరాన్ని తగ్గించడానికి ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. కేవలం 2024లోనే, ఈ కార్యక్రమం 1.2 లక్షల లబ్దిదారుల జీవితాల పైన సానుకూలమైన ప్రభావం చూపించింది. వారిలో 70,000 మందికి పైగా మహిళలు ఉన్నారు. ఆధునిక సాధనా అవకాశాలు పొందడానికి వీలు కల్పించడం ద్వారా, ప్రారంభపు అక్షరాస్యతను ప్రోత్సహిస్తోంది మరియు అమ్మల చదువుకు మద్దతునిస్తోంది. ఎంజి సేవ అభిలాషలను ప్రోత్సహిస్తోంది మరియు యువ మహిళలు మరియు వారి కుటుంబాలలో సంభావ్యతకు అవకాశం అందిస్తుంది. కార్యక్రమం యొక్క సమగ్రమైన అభివృద్ధి విధానం చదువును మాత్రమే కాకుండా వ్యక్తిగత అభివృద్ధి, సమాజంలో ఆరోగ్యం మరియు సమీకృతం చేయడం వంటి కీలకమైన అంశాలను కూడా పరిష్కరిస్తోంది. కేంద్రీకృత జోక్యాలు విలక్షణమైన అవసరాలు కలిగిన పిల్లల కోసం సమీకృత అవకాశాలను కలిగిస్తాయి, తమ విద్యా ప్రయాణాలలో అంతకు మించి వర్థిల్లి, విజయం సాధించడానికి సాధికారత కలిగిస్తాయి. ఎంజి సేవ యొక్క సిద్ధాంతం మరియు మూలాలు దీనిని ప్రత్యేకంగా నిలిపాయి. ఎన్నో కార్పొరేట్ కార్యక్రమాలు వలే కాకుండా ఎంజి సేవ ఆదేశిత CSR టీమ్ లేదా బాధ్యతలు లేకుండా మిషన్-ప్రోత్సాహిత ప్రయత్నంగా మాత్రమే స్థాపించబడింది. వ్యాపారాలు ప్రభావవంతమైన సామాజిక మార్పుకు స్వచ్ఛందంగా తోడ్పడతాయని JSW MG మోటార్ ఇండియా వారి నమ్మకాన్ని ఈ విధానం ప్రదర్శిస్తోంది. WASH (వాటర్, శానిటేషన్ మరియు హైజీన్) వంటి కార్యక్రమాలు ద్వారా, ఎంజి సేవ ఇప్పటికీ ఎన్నో సమస్యలు ఉన్న ప్రాంతాల్లో బహిష్టు పరిశుభ్రతను ప్రోత్సహించడం ద్వారా 16,730 మంది మహిళలు మరియు బాలికల జీవితాలలో సానుకూలమైన ప్రభావం కలిగించింది. 100కి పైగా ప్రభుత్వ పాఠశాలల్లోని గిరిజనుల స్థానిక భాషలకు అనుగుణంగా రూపొందించబడిన వినూత్నమైన పద్ధతులను వినియోగించి ఎంజి సేవ విద్యా కార్యక్రమాలు గణితం అందుబాటులోకి తెచ్చాయి. ఈ కొనసాగుతున్న కార్యక్రమాలు 80,000కి పైగా పిల్లలకు చేరుకున్నాయి, వీరు విద్యాపరమైన అడ్డంకులను అధిగమించేలా వారికి సాధికారత కలిగించాయి. ఎంజి సేవ ప్రయాణాలు లబ్దిదారులకు మార్గదర్శకత్వంవహించి మరియు సలహాలు ఇవ్వడానికి తమ పని వేళలకు మించి శ్రమించిన JSW MG మోటార్ ఇండియా వారి ఉద్యోగుల యొక్క అంకితభావంతో ప్రోత్సహిం చబడ్డాయి. వారు వ్యక్తిగతంగా పిల్లలు మరియు మహిళలతో నిమగ్నమై, పరస్పర జోక్యాలు, సలహాలు అందిస్తూ, కార్యక్రమాలను కొనసాగించడానికి క్రౌడ్-ఫండింగ్ మద్దతు కూడా అందించారు. లోతైన, వ్యక్తిగత మరియు దీర్ఘకాల ప్రభావాలను నిర్థారించిన ఈ ప్రత్యక్షమైన విధానం ఎంజి సేవను ప్రత్యేకంగా నిలిపింది. ఎంజీ డీలర్ భాగస్వాములు తమ డీలర్ షిప్ ఆపరేషన్ లకు మించి తమ మద్దతును విస్తరించడం ద్వారా ఈ మిషన్ ను విస్తృతం చేయడంలో కీలకమైన బాధ్యతవహించారు. వారు నిధులు సమకూర్చడం, కార్యక్రమంలో పాల్గ1నడం మరియు సేవలు అందని ప్రజల కోసం నేరుగా సంరక్షణవహించడం ద్వారా చురుకుగా తోడ్పాటు అందించారు. కలిసికట్టుగా, ఉద్యోగులు మరియు డీలర్ భాగస్వాములు ఎంజి సేవ యొక్క కీలకమైన సిద్ధాంతంతో అనుసంధానం చెందిన అర్థవంతమన సామాజిక మార్పు యొక్క సంస్కృతిని ప్రోత్సహించారు. ఎంజి సేవ తమ చేరిక విస్తరణను కొనసాగిస్తుండటం వలన, దీని ప్రతిష్టాత్మకమైన లక్ష్యం స్పష్టంగా ఉంది: ఆలోచనాత్మకమైన మరియు ప్రభావవంతమైన కార్యక్రమాల ద్వారా వ్యవస్థాపరమైన సమస్యలను పరిష్కరించడం ద్వారా మరింత లక్షలాది మందికి సాధికారత కల్పించడం.

ఈ కార్యక్రమం గురించి వ్యాఖ్యానిస్తూ, రాజీవ్ ఛాబా, సిఇఓ ఎమరైటస్ ఇలా అన్నారు, "కమ్యూనిటీ అనేది JSW ఎంజి మోటార్ ఇండియాలో కీలకమైన బ్రాండ్ మరియు ప్రజల గురించి మా శ్రద్ధ అనేది మా కస్టమర్లను మరియు ఉద్యోగులను మించింది. సేవ అనేది మా స్వచ్ఛంద సమాజ సేవా కార్యక్రమం. ఇది మా మొదటి కారు విడుదలవడానికి ముందే రూపొందించబడింది. మహిళా సాధికారత మరియు బాలికల చదువు రంగాల్లో సానుకూలమైన ప్రభావం కలిగించే లక్ష్యంతో, మేము గత ఏడాది దేశవ్యాప్తంగా 70,000 మంది మహిళలకు మద్దతు ఇచ్చాము. మా కల సాధారణమైనది కానీ శక్తివంతమైనది- " మేము విక్రయించే కార్ల సంఖ్య అంత మహిళలకు మద్దతు చేయడం". మేము అందరి కోసం అర్థవంతమైన మార్పును ప్రోత్సహించడానికి మరియు ఉజ్జ్వలమైన, మరింత సమానమైన భవిష్యత్తును ప్రోత్సహించడానికి కృషి చేస్తాం."

# సిఏ ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును గెలుచుకున్న అశ్విని సావ్రికర్




**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంలోని ఏకైక అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం అయిన గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీ లో స్థాపించబడిన మొదటి డిస్ట్రెస్డ్ డెట్ ఫండ్, రూ. 1100 కోట్ల అర్థా గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్‌కు అర్థ భారత్ పెట్టుబడి మేనేజర్. శ్రీమతి సావ్రికర్ అర్థ భారత్‌లో రిస్క్ మేనేజ్‌మెంట్, కంప్లైయన్స్, బ్యాక్-ఆఫీస్ కార్యకలాపాలు, హెచ్ఆర్, ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్‌లను పర్యవేక్షిస్తారు."ఈ అవార్డు భారతదేశాన్ని అమృత్ కల్ వైపు నడిపించడానికి మరియు విక్షిత్ భారత్ యొక్క దాని విజన్‌ని సాకారం చేయడానికి తమ శక్తిని అందిస్తున్న ఆర్థిక రంగంలోని మహిళా నిపుణుల శక్తికి నివాళి. ఈ అవార్డు ప్రతి మహిళకు పెద్ద కలలు కనేలా మరియు వారి కుటుంబాలు మరియు దేశం గర్వించే ప్రక్రియలో తారలను లక్ష్యంగా చేసుకోవడానికి స్ఫూర్తినిస్తుందని నేను ఆశిస్తున్నాను" అని శ్రీమతి సావ్రికర్ అన్నారు.'%ICAI% ద్వారా స్థాపించబడిన CA ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, వృత్తిలో అత్యుత్తమ సేవలందిస్తున్న మహిళా CA లు, సభ్యులు మరియు విద్యార్థులను గుర్తిస్తుంది. ఇది వారి అభిరుచి, అంకితభావం మరియు సంకల్పం సానుకూల సామాజిక ప్రభావాన్ని సృష్టించిన వారిని గౌరవిస్తుంది. సభ్యులకు మార్గదర్శకత్వం వహించడం, సెషన్‌లు నిర్వహించడం, అవగాహన కల్పించడం, జ్ఞానాన్ని అందించడం మరియు సామాజిక మార్పును స్వీకరించడం ద్వారా %ICAI%కి గణనీయంగా సహకరించిన మహిళా సభ్యుల నుండి అవార్డు గ్రహీతలు ఎంపిక చేయబడతారు' అని CA ఉమెన్ ఎక్సలెన్స్ అవార్డులపై ICAI వివరణాత్మక నోట్ పేర్కొంది.

# అదరగొట్టిన ఎస్బీఐ.. భారీగా పెరిగిన లాభాలు..




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని దిగ్గజ కంపెనీలు వరుసగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికం ఫలితాల్ని ప్రకటిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. తొలుత టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ కంపెనీలు ఫలితాల్ని వెల్లడించగా.. తర్వాత బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు కూడా ఫలితాల్ని వెల్లడించాయి. తాజాగా దేశంలోని ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంక్.. ఎస్బీఐ కూడా అక్టోబర్- డిసెంబర్ క్వార్టర్ ఫలితాల్ని విడుదల చేసింది. క్యూ3లో ఈ బ్యాంకు నికర లాభం ఏకంగా 84.32 శాతం పెరిగి రూ. 16,891 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఈ సమయంలో లాభం కేవలం రూ. 9,164 కోట్లుగానే ఉండేది. దీంతో ఈసారి భారీగా పెరిగిందని చెప్పొచ్చు. ఈ లాభం.. అంచనాల్ని మించింది. ఇక సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 4 శాతం పెరిగి రూ. 41,446 కోట్లుగా వచ్చింది. ఏడాది కిందట ఇదే సమయంలో వడ్డీ ఆదాయం రూ. 39,816 కోట్లుగా ఉంది. మరోవైపు టాక్స్ తర్వాత లాభం రూ. 16,891 కోట్లుగా వచ్చింది. ఇక్కడ అంచనాల్ని తప్పినట్లు తెలుస్తోంది. ఇక బ్యాంకు.. ఉద్యోగులపై వెచ్చించే ఖర్చులు 17 శాతం తగ్గి రూ. 16,074 కోట్లకు చేరింది. ఎస్బీఐ డొమెస్టిక్ లోన్స్ 14.06 శాతం మేర పెరిగాయి. ఏడాది కిందటి నుంచి పోలిస్తే ఇలా ఉండగా.. కిందటి త్రైమాసికం అంటే జులై- సెప్టెంబర్ త్రైమాసికం ఫలితాలతో చూస్తే లాభం 8 శాతం తగ్గడం గమనార్హం. ఇక సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం ఆదాయం 10 శాతం పెరిగి రూ. 1.17 లక్షల కోట్లుగా ఉంది.

ఎస్బీఐ ఈ సమయంలో మంచి ఫలితాలే నమోదు చేసినప్పటికీ.. మరోవైపు స్టాక్ నెగెటివ్‌లో ట్రేడవుతోంది. కిందటి సెషన్లో రూ. 766.05 వద్ద ముగిసిన స్టాక్.. ఇవాళ ఆరంభంలో స్వల్ప లాభాల్లోనే ట్రేడయినప్పటికీ తర్వాత మార్కెట్లు నష్టపోతున్న క్రమంలో.. మరోవైపు ఫలితాల నేపథ్యంలో ఈ స్టాక్ పడిపోతూ వచ్చింది. ప్రస్తుతం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఎస్బీఐ షేర్ ధర 1.75 శాతం నష్టంతో రూ. 752.65 వద్ద ఉంది. ఇంట్రాడేలో రూ. 751.05 వద్ద కనిష్టాన్ని నమోదు చేసింది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 912 గా ఉంది. బ్యాంక్ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 6.72 లక్షల కోట్లుగా ఉంది. ఈ బ్యాంక్ స్టాక్.. గత5 రోజులు, నెల, 6 నెలల సమయంలో చూస్తే ప్రతికూల ఫలితాల్నే అందిస్తోంది. ఏడాదిలో మాత్రం 15 శాతం పెరగ్గా.. ఐదేళ్లలో చూస్తే 130 శాతానికిపైగా పుంజుకుంది.

# స్విగ్గీకి ఏమైంది? 3 నెలల్లో వందల కోట్ల నష్టం..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఆహార పదార్థాలు సహా సరకులు డెలివరీ చేసే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ అయిన స్విగ్గీ.. తాజాగా 2024-25 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం ఫలితాల్ని ప్రకటించింది. ఈ అక్టోబర్- డిసెంబర్ మధ్య 3 నెలల కాలంలో కంపెనీ ఏకంగా రూ. 799.08 కోట్ల ఏకీకృత నష్టం ప్రకటించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో సంస్థ నికర నష్టం రూ. 524 కోట్లుగా ఉండేది. ఈ క్రమంలో నష్టాలు మరింత పెరిగాయన్నమాట. ఇక సంస్థ కార్యకలాపాల ఆదాయం మాత్రం అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో రూ. 3048.69 కోట్లుగా ఉండగా.. ఇప్పుడు 31 శాతం మేర పెరిగి రూ. 3,993.06 కోట్లకు పెరిగింది. మొత్తం వ్యయాల విషయానికి వస్తే.. రూ. 3700 కోట్ల నుంచి రూ. 4,898.27 కోట్లకు చేరాయి. మొత్తం స్థూల ఆర్డర్ విలువ సమీక్షా త్రైమాసికంలో 38 శాతం మేర పెరగడంతో రూ. 12,165 కోట్లుగా నమోదైంది. మరోవైపు కంపెనీ ఆహార పదార్థాల డెలివరీ వ్యాపార జీఓవీ 19.2 శాతం పెరగడంతో రూ. 7436 కోట్లకు చేరింది. సంస్థ క్విక్ కామర్స్ వ్యాపారం అయిన స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ 88 శాతం పెరగడంతో రూ. 3,907 కోట్లుగా ఉంది. ఇన్‌స్టామార్ట్ ఇటీవల కొత్తగా ఏకంగా 96 యాక్టివ్ స్టోర్స్‌ను జత చేసుకుంది. క్విక్ కామర్స్ బిజినెస్‌లో జొమాటో, జెప్టోకు గట్టి పోటీనిచ్చేందుకు స్విగ్గీ భారీగా ఖర్చు చేస్తోంది.

అయితే బలహీన ఫలితాల నేపథ్యంలో స్విగ్గీ షేరు ధర గురువారం సెషన్లో భారీగా పడిపోతోంది. ఇంట్రాడేలో 7 శాతానికిపైగా పడిపోయి రూ. 385.25 వద్ద కనిష్టాన్ని నమోదు చేసింది. ఇదే స్టాక్ 52 వారాల కనిష్ట ధర కావడం గమనార్హం. కిందటి సెషన్లో రూ. 418.05 వద్ద ముగియగా.. ఇవాళ 5 శాతానికిపైగా నష్టాల్లోనే ప్రారంభమై ఒడుదొడుకులకు లోనవుతోంది. ఈ కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 89.54 వేల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 617.30 కాగా.. కనిష్ట ధర రూ. 385.25 గా ఉంది. గత 5 రోజుల వ్యవధిలో ఈ స్టాక్ 3 శాతానికిపైగా పడిపోగా.. నెల రోజుల్లో ఏకంగా 25 శాతానికిపైగా తగ్గింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 27 శాతం తగ్గింది. ఇలా వరుసగా పడిపోతూ ఇన్వెస్టర్లకు నష్టాల్ని మిగిలిస్తోంది. స్టాక్ ఐపీఓ ఇష్యూ ధర రూ. 390 కాగా.. ఇవాళ అంతకంటే దిగువ స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం వార్త రాసే సమయంలో (మధ్యాహ్నం 1.40 గంటలకు) స్టాక్ ధర 5 శాతానికిపైగా పతనంతో రూ. 395 లెవెల్స్‌లో ఉంది.

# రూ. 86 వేలు దాటేసిన బంగారం.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఇవే..




**ముంబై-నవభూమి:** బంగారం వెండి కొనాలనుకుంటున్నారా? బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతూ ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకుంటున్నాయి. ఇటీవల 85 వేల పైకి చేరిన బంగారం ధర ఆ తర్వాత కూడా స్థిరంగా పెరుగుతూనే ఉంది. తాజాగా 86 వేలు కూడా దాటేసింది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఫిబ్రవరి 6న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 86, 250కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 79, 060కి చేరింది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 86, 400కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 79, 210కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 86, 250కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 79, 060కి చేరింది. వెండి ధరలు కిలోకి వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)
హైదరాబాద్‌లో రూ. 86, 250, రూ. 79, 060
విజయవాడలో రూ. 86, 250, రూ. 79, 060
ఢిల్లీలో రూ. 86, 400, రూ. 79, 210
ముంబైలో రూ. 86, 250, రూ. 79, 060
వడోదరలో రూ. 86, 300, రూ. 79, 110
కోల్‌కతాలో రూ. 86, 250, రూ. 79, 060
చెన్నైలో రూ. 86, 250, రూ. 79, 060
బెంగళూరులో రూ. 86, 250, రూ. 79, 060
కేరళలో రూ. 86, 250, రూ. 79, 060
పుణెలో రూ. 86, 250, రూ. 79, 060
ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)
హైదరాబాద్‌లో రూ. 107, 100
విజయవాడలో రూ. 107, 100
ఢిల్లీలో రూ. 99, 600
చెన్నైలో రూ. 107, 100
కోల్‌కతాలో రూ. 99, 600
కేరళలో రూ. 107, 100
ముంబైలో రూ. 99, 600
బెంగళూరులో రూ. 99, 600

# కొలువుల నెలవులు జీసీసీలు

**న్యూఢిల్లీ-నవభూమి:** మన దేశంలో ఏర్పాటవుతున్న గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాలు (జీసీసీ)పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయి. 2030 నాటికి ఈ కేంద్రాల ద్వారా 33 లక్షల ఉద్యోగాలు ఏర్పడనున్నాయి. వచ్చే ఆరేళ్లలో కొత్త నియామకాలు 10 లక్షల వరకు ఉంటాయని అంచనా. ఇందులో 4.25 లక్షల నుంచి 4.5 లక్షల కొత్త నియామకాలు ఈ సంవత్సరం ఉంటాయని టెక్నాలజీ అండ్ డిజిటల్ టాలెంట్ సొల్యూషన్స్ సంస్థ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ విడుదల చేసిన 'ఇండియా జీసీసీ గ్రోత్ ఔట్‌లుక్, 2024' నివేదిక తెలిపింది. దేశంలోని ఆరు ప్రధాన నగరాల్లో 10 విభిన్న రంగాలకు చెందిన 207 జీసీసీల ప్రధాన అధికారులతో మాట్లాడి ఎన్ఎల్‌బీ సర్వీసెస్ ఈ నివేదిక రూపొందించింది. బెంగళూరు, ముంబై, పుణె, చెన్నై నగరాల్లోని జీసీసీలు పెద్ద ఎత్తున ఫ్రెషర్స్‌కు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయని తెలిపింది. 2030 నాటికి 2,100 జీసీసీలు: ప్రస్తుతం మన దేశంలో దాదాపు 1,800 జీసీసీలున్నాయి. మరో ఐదేళ్లలో వీటి సంఖ్య 2,100కు, మార్కెట్ పరిమాణం 10,000 కోట్ల డాలర్లకు (సుమారు రూ.8.74 లక్షల కోట్లు) పెరిగే అవకాశం ఉందని ఆ నివేదిక తెలిపింది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలు, పెద్ద ఎత్తున నిపుణుల లభ్యతతో దాదాపు ప్రతి అంతర్జాతీయ కంపెనీ మన దేశంలో జీసీసీ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపిస్తోంది. దీంతో జీసీసీలకు సంబంధించిన టెక్నాలజీ, ఫైనాన్స్, తయారీ వంటి కీలక రంగాల్లో పని చేసేందుకు పెద్ద ఎత్తున నిపుణుల అవసరం ఏర్పడింది. గత ఏడాదితో పోలిస్తే ఈ కేంద్రాల్లో ఈ సంవత్సరం ఆర్థిక సేవల నిపుణుల నియామకాలు 79%బీ మార్కెటింగ్, డిజిటల్ అడ్వర్‌టైజింగ్ నిపుణుల నియామకాలు 73%బీ ఇంజినీరింగ్, తయారీ నిపుణుల నియామకాలు 69%, హెచ్ఆర్-టాలెంట్ మేనేజ్‌మెంట్ నిపుణుల నియామకాలు 68% పెరుగుతాయని ఎన్ఎల్‌బీ సర్వీసెస్ సీఈఓ సచిన్ అలుగ్ చెప్పారు.



# భారతీయుల బహిష్కరణపై చేతులకు సంకెళ్లతో ప్రతిపక్ష ఎంపీల నిరసన




**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా నుంచి వందలాది మంది భారతీయుల్ని బహిష్కరించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ అంశంపై పార్లమెంటులో ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు వెలుపల గురువారం ప్రతిపక్ష ఎంపీలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అమృత్‌సర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపి గుర్జీత్ సింగ్ ఔజ్లా ఆందోళనం వ్యక్తం చేశారు. భారతీయుల్ని మిలటరీ విమానంలో తీసుకొచ్చిన పద్ధతి తప్పు. వారికి అవమానం జరిగింది. భారతీయుల్ని పంపిస్తారని కేంద్ర ప్రభుత్వానికి ముందే తెలిస్తే.. వారిని తీసుకురావడానికి వాణిజ్య విమానాన్ని పంపాల్సింది అని గుర్జీత్ సింగ్ అన్నారు.


భారతీయులు అమెరికాకు చట్టవిరుద్ధంగా వెళ్లలేదు. అక్కడి వెళ్లిన తర్వాత వారు భారీ నేరాలేమీ చేయలేదు. దీనిపై చర్చించేందుకు తాము స్పీకర్ నోటీసులిచ్చాము అని ఆయన అన్నారు. ఈ బహిష్కరణకు వ్యతిరేకంగా ఆయన చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈ నిరసనల్లో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోసి వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపి ధర్మేంద్ర యాదవ్‌తోపాటు పలువురు ఎంపీలు పాల్గొన్నారు. అమెరికా ప్రభుత్వం చేపట్టిన ఈ అమానవీయ చర్యకు 'భారతీయులు ఖైదీలు కాదు.. మనుషులు' అని ప్లకార్డులు చేతబట్టుకుని నిరసన తెలిపారు.

## జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ రుసుముల పెంపు.. ఏకంగా పది రెట్లు!

**బెంగుళూరు-నవభూమి:** కర్ణాటక ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఓ నిర్ణయంతో రాష్ట్ర ప్రజలంతా షాక్ అవుతున్నారు. ముఖ్యంగా సామాన్య మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉన్న ఈ నిర్ణయంతో ఏం చేయాలో పాలుపోక అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ రుసుమును.. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పది రెట్లు పెంచేసింది. ఫిబ్రవరి 4వ తేదీ నుంచే ఈ కొత్త ధరలను అందుబాటులోకి కూడా తీసుకు వచ్చింది. దీంతో నేడు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు తీసుకునేందుకు వెళ్లిన వాళ్లంతా ధరలను చూసి విస్తుపోతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.కర్ణాటక ప్రభుత్వం ఫిబ్రవరి 4వ తేదీ మంగళవారం రోజు నుంచి జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ రుసుములను పది రెట్లు పెంచింది. గతంలో 5 రూపాయలుగా ఉన్న జనన ధ్రువీకరణ పత్రం ఇప్పుడు 50 రూపాయలుగా మారింది. అలాగే గతంలో 2 రూపాయలుగా ఉన్న మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పుడు ఏకంగా 20 రూపాయలకు చేరుకుంది. పెరిగిన ధరలను రెండు రోజుల క్రితమే ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రవేశ పెట్టినట్లు తెలుస్తోంది. అయితే సర్కారు ఈ ధరల్లో కాస్తు మినహాయింపు కూడా ఇచ్చింది.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఎవరైనా పుట్టినా, చనిపోయిన 21 రోజుల లోపు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటే పూర్తిగా ఉచితం. అయితే 21 నుంచి 30 రోజుల మధ్య జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను పొందాలంటే గతంలో వరుసగా.. రూ.5, రూ.20 చెల్లించాల్సి ఉండేది. ఇక 30 రోజుల తర్వాత 5 జనన ధ్రువీకరణ పత్రాల కాపీ జారీ కోసం గతంలో 25 రూపాయలు మాత్రమే తీసుకోగా.. ఇప్పుడు 5 జనన ధ్రువీకరణ పత్రాల కాపీ జారీ కోసం రూ.250 చెల్లించాల్సి వస్తోంది.అయితే ఈ విషయం తెలుసుకున్న బీజేపీ సీనియర్ నాయకుడు బసనగౌడ పాటిల్ ఎక్స్ వేదికగా ఈ ధరలను వెల్లడిస్తూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల్లో ఉచితాలు ప్రకటించి అధికారంలోకి వచ్చాక ఇలా సామాన్యుల నడ్డి విరిచేలా చేస్తున్న ప్రభుత్వ చర్యలను అందరూ గుర్తుంచుకోవాలని వివరించారు.ఇదంతా ఇలా ఉండగా.. జనవరి 26వ తేదీనే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. సర్కారు నీటి ఛార్జీల పెంపును విధిస్తుందని ప్రకటించారు. బెంగళూరు నీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల బోర్డుకు పెరుగున్న ఆర్థిక నష్టాలు, 10 ఏళ్లుగా ధరలను సవరించని కారణంగానే ఈ ధరల పెంపు చేపట్టినట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న నీటి ఛార్జీల వల్ల సదరు సంస్థకు ప్రతీ ఏటా 1000 కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు.ఒక్క నెలకే 85 కోట్ల రూపాయల నష్టం వచ్చిందని.. విద్యులు బిల్లులు సహా నిర్వహణ ఖర్చులు బాగా పెరిగిపోయాయని వివరించారు. కార్యకలాపాలను కొనసాగించేందుకు సుంకాల పెంపు తప్పనిసరి అంటూ స్పష్టం చేశారు. ఇది మాత్రమే కాకుండా జనవరి 5వ తేదీ నుంచి కర్ణాటక ప్రాకరు అన్ని రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో 15 శాతం ఛార్జీలను పెంచింది. ఇలా అన్ని ధరలు పెంచడంతో రాష్ట్ర ప్రజలంతా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అమెరికా నుంచి భారతీయులు బహిష్కరణపై దద్దరిల్లిన పార్లమెంట్



**న్యూఢిల్లీ-నవభూమి:** లఅమెరికా నుంచి భారతీయులు బహిష్కరణపై దద్దరిల్లిన పార్లమెంట్ దద్దరిల్లింది. దీంతో లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. రెండు తర్వాత మరలా తిరిగి సభ ప్రారంభం కానుంది. గురువారం ప్రారంభమైన పార్లమెంటు సమావేశాలు వాయిదాల పర్వం కొనసాగుతోంది. నేడు లోక్‌సభ, రాజ్యసభలు ప్రారంభమైన కొద్దిసేపటికే 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. తిరిగి ప్రారంభమైనా అదే కొనసాగింది. అమెరికా నుంచి వందలాది భారతీయుల్ని బహిష్కరించడంపై సభలో ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ అంశంపై చర్చించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో గందరగోళం నెలకొంది. దీంతో లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. సభలో ప్రతిపక్ష సభ్యులు గందరగోళం చేయవద్దని, ప్రణాళికాబద్ధంగా సభను సజావుగా నడిపేందుకు సహకరించాలని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. భారతీయులు బహిష్కరణకు గురవ్వడం అన్న అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనిపై ప్రభుత్వం సమాధానం చెబుతుంది అని ఆయన అన్నారు.

## కుప్పకూలిన మిరాజ్ యుద్ధ విమానం.. పైలెట్లకు తీవ్ర గాయాలు..

**న్యూఢిల్లీ-నవభూమి:** వైమా నిక దళానికి చెందిన మిరాజ్ 2000 యుద్ధ విమానం ఆకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ప్రమాదం సమయంలో అందులో పైలెట్ సహా మొత్తం ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. మిరాజ్ 2000 సాధారణ శిక్షణ కోసం బయలుదేరినప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఆర్మీ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయ చర్యలు చేపడుతున్నాయి. అయితే యుద్ధ విమానం కూలిపోవడానికి గల కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లాలో చోటుచేసుకుంది.విమానం నేలను ఢీకొట్టడానికి ముందే పైలట్లు బయటకు దూకేశారని అంటున్నారు. వారికి గాయాలు కాగా, ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. సాంకేతిక కారణాల వల్లే విమానం కూలిపోయిందని పలువురు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై వైమానిక దళం, జిల్లా పరిపాలన అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆ చుట్టుపక్కల ప్రాంతాలను పర్యవేక్షించారు. ఆ ప్రదేశం నుంచి శిథిలాలను తొలగించే పని జరుగుతోంది.ఈ ప్రమాదం తర్వాత వైమానిక దళ అధికారులు మొత్తం ఈ ఘటన గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. మిరాజ్ 2000 ప్రమాదం వైమానిక దళానికి ఆందోళన కలిగించే విషయమని చెప్పవచ్చు. ఈ ఘటన వెనుక గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ క్రమంలో సైన్యం విచారణకు ఆదేశించింది.




# రెండు బెల్టుల్లో 10 కిలోల బంగారు నాణేలు.. సినిమా రేంజ్‌లో ప్లాన్ వేసినా పట్టుకున్న అధికారులు!



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమంగా బంగారం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. అలాగే వారి వద్ద నుంచి 7.8 కోట్ల రూపాయల విలువ చేసే 10 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ స్వర్ణాన్ని నాణేలుగా మార్చి.. వీటిని అందులో పెడుతూ ప్రత్యేక బెల్టును తయారు చేశారు. సినిమా స్థాయిలో ప్లాన్ వేసినా.. భయంతో బెదిరిపోయి అధికారులకు దొరికిపోయారు. సినిమాలు చూస్తూ కొందరు, టెక్నాలజీని వాడుకుంటూ మరికొందరు.. అక్రమాలు, అన్యాయాలు చేయడంలో పట్టభద్రులు అవుతున్నారు. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పలువురు అనేక రకాల వస్తువులను దేశం దాటించడంలో ప్రతిభను చూపుతున్నారు. ఇలాంటి వారినే స్ఫూర్తిగా తీసుకున్న ఇద్దరు వ్యక్తులు.. బంగారాన్ని అక్రమంగా తరలించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా వాళ్లు తమ నడుముకు పెట్టుకున్న బెల్టుల్లో చెరో ఐదో కిలోల బంగారు నాణేలను పెట్టి తరలిస్తుండగా పోలీసులకు దొరికిపోయారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగారం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. ఇటలీలోని మిలాన్ నుంచి ఢిల్లీకి వచ్చిన విమానంలోని ఇద్దరు ప్రయాణికులను సాధారణ తనిఖీల్లో భాగంగానే అధికారులు సోదా చేశారు. అయితే ఆ సమయంలో సదరు ప్రయాణికులు ఇద్దరూ ఆందోళనగా ఉండడం గుర్తించిన అధికారులు వారి లగేజీ బ్యాగులను స్కాన్ చేశారు. అయితే అందులో బట్టలు తప్ప ఏమీ లేకపోవడంతో.. అధికారులు వారిని సోదా చేశారు. ఈక్రమంలోనే సదరు ప్రయాణికుల వద్ద ప్రత్యేకంగా డిజైన్ చేసిన బెల్టులను గుర్తించారు. వాటిని పరిశీలించి చూడగా.. అందులో బంగారు నాణేలు కనిపించాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వందల్లోనే నాణేలు ఉన్నాయి. అయితే ఒక బెల్టులో 5 కిలోల చొప్పున బంగారు నాణేలు ఉండగా.. మొత్తంగా ఇద్దరి వద్ద నుంచి 10.090 కిలోల బంగారం దొరికింది. ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఈ బంగారాన్ని గుర్తించిన అధికారులు వెంటనే దాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ బంగారం విలువ రూ.7.8 కోట్లకు పైగానే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.అక్రమంగా బంగారం తరలిస్తూ పట్టుబడిన నిందితులు ఇద్దరూ జమ్ము కశ్మీర్‌కు చెందిన వారిగా అధికారులు గుర్తించారు. ఈక్రమంలోనే వీరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిజంగానే వాళ్లే ఇలా అక్రమంగా బంగారం తరలించారా.. లేక ఎవరైనా చెబితేనే ఈ పని చేశారా అన్న కోణంలో పోలీసులు విచారణ సాగిస్తున్నారు. ఇదంతా ఇలా ఉండగా.. పెద్ద మొత్తంలో బంగారు నాణేలు పట్టుబడగా.. ఢిల్లీ కస్టమ్స్ అధికారులు ఎక్స్ వేదికగా ఇందుకు సంబంధించిన ఫోటోలను విడుదల చేశారు.

# ఢిల్లీ ఫలితాలపై ఆప్ లెక్కలివే..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీలో 70 శాసనసభ స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఫిబ్రవరి8వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. పోలింగ్ ముగిసిన కొద్దిసేపటికే పలు సంస్థలు ఢిల్లీ ఫలితాలపై తమ అంచనాలను ప్రకటించాయి. మెజార్టీ సంస్థలు ఢిల్లీ అసెంబ్లీలో మెజార్టీ మార్క్‌ను బీజేపీ చేరుకుంటుందని వెల్లడించాయి. రెండు నుంచి మూడు సర్వే సంస్థలు మాత్రం ఆప్ అధికారానికి అవసరమైన మెజార్టీ సీట్లు సాధిస్తుందని తెలిపింది. మరోవైపు కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపించలేదని, ఇండిపెండెంట్ల ప్రభావం కనిపించలేదని సర్వే సంస్థలు అంచనావేశాయి. పోటీ బీజేపీ, ఆప్ మధ్యనే కొనసాగిందని, అయినప్పటికీ కొన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి భారీగా ఓట్లు వచ్చే అవకాశం ఉందని సర్వే సంస్థలు తెలిపాయి. ఢిల్లీ ఓటర్లు ఎవరివైపు మొగ్గుచూపారనే విషయంలో స్పష్టత లేనప్పటికీ మహిళలు ఆప్ వైపు, యువత, మధ్యతరగతి ఉద్యోగులు బీజేపీకి ఓట్లు వేశారనే ప్రచారం జరుగుతోంది. ఉచిత హామీలను అన్ని పార్టీలు ఇవ్వడంతో హామీల ఆధారంగా ప్రజలు ఓట్లు వేయనట్లు తెలుస్తోంది. ఎవరు అధికారంలోకి వచ్చినా హామీలు అమలుచేస్తారనే ధీమా కొంతమంది ఓటర్లలో కనిపించిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఎన్నికల ఫలితాల ఎగ్జిట్‌పోల్స్‌ను ఆప్ తోసిపుచ్చింది. ఇవి ఎగ్జాట్ పోల్స్ కాదని, అసలు పలితాలు తమకు అనుకూలంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ అంతర్గత చర్చల్లో మాత్రం ఈసారి విజయం అంత ఈజీ కాదనే విషయాన్ని ఆప్ నేతలు అంగీకరించినట్లు సమాచారం. అసలు ఢిల్లీ ఫలితాలపై ఆప్ నేతల లెక్క ఏమిటో చూద్దాం.

భారీగా తగ్గనున్న సీట్లు..గత రెండు పర్యాయాల్లో 60కి పైగా సీట్లు సాధించిన ఆప్‌కు ఈసారి భారీగా సీట్లు తగ్గుతాయని ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. బీజేపీ నుంచి గట్టిపోటీ ఎదురైందని, ఆప్ అవినీతిపై బీజేపీ ప్రచారాన్ని కొందరు ప్రజలు విశ్వసించారనే విషయాన్ని ఆప్ నేతలు అంగీకరిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారంలోకి రావడం ఈజీ కాదని, వచ్చిన 35 నుంచి 40 సీట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉందని ఆప్ నేతలు ఓ అంచనాకు వచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు బీజేపీవైపు మొగ్గుచూపారని, కాంగ్రెస్, బీజేపీకి ఆ ఓట్లు చీలి ఉంటే తమకు కలిసొచ్చేదని, కానీ ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్న ఓటర్లు బీజేపీవైపు వెళ్లడం నష్టం కలిగించే అవకాశం ఉన్నట్లు ఆప్ నేతలు అంచనా వేస్తున్నారు.

**తగ్గిన కేజ్రీవాల్ ఇమేజ్..** గతంతో పోలిస్తే ఢిల్లీలో కేజ్రీవాల్ ఇమేజ్ బాగా తగ్గిందనే చర్చ జరుగుతోంది. అవినీతికి వ్యతిరేకంగా పుట్టిన పార్టీ అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడంతో పాటు, ఆప్ నేతలు అవినీతికి పాల్పడుతున్నార నే అభిప్రాయం ప్రజల్లో నెలకొందని, దీంతో గతంతో పోలిస్తే కేజ్రీవాల్ గ్రాఫ్ బాగా పడిపోయిందనే ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా అసలు ఫలితాలు ఎవరికి అనుకూలం.. ఎవరికి ప్రతికూలం తెలియాలంటే మరో రెండు రోజులు ఆగాల్సిందే.

## పనామా కాలువపై అమెరికాకు రాయితీ అంతా ఉత్తదే..: ఒక్క పోస్టుతో క్లారిటీ వచ్చేసిందిగా!



**వాషింగ్టన్-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికాకు చెందిన యుద్ధ నౌకలు.. పనామా కాలువపై నుంచి ప్రయాణిస్తే ఎలాంటి ఫీజును తీసుకోమని ఆ దేశం చెప్పిందంటూ యూఎస్ తాజాగా ప్రకటించింది. ముఖ్యంగా అమెరికా రక్షణ మంత్రి హెగ్సే ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా తెలుపగా.. ఇదంతా నిజమేనంటూ అమెరికా విదేశాంగ కూడా ధ్రువీకరించింది. కానీ దీనిపై తాజాగా పనామా కెనాల్ అథారిటీ స్పందించింది. అలాంటిదేమీ లేదని.. తామేమీ అమెరికాకు రాయితీ కల్పించలేదని స్పష్టం చేసింది. ముఖ్యంగా టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, మార్పులు వంటివి తమ పరిధిలోకే వస్తాయని.. ఇప్పటి వరకు తాము ఎలాంటి సవరణలు చేయలేదంటూ షాక్ ఇచ్చింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.ఇఅమెరికా రక్షణ మంత్రి హెగ్సే ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ మరీ.. అమెరికా యుద్ధ నౌకలు పనామా కెనాల్‌పై ప్రయాణిస్తే ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని వివరించింది. ఇందుకు ఆ దేశం కూడా ఒప్పుకుందని వెల్లడించింది. ఇది నిజమేనంటూ అమెరికా విదేశాంగ శాఖ కూడా క్లారిటీ ఇవ్వగా.. అంతా నిజమేనని భావించారు. కానీ తాజాగా ఇదంతా అబద్ధం అని.. పనామా కెనాల్ అథారిటీ తేల్చి చెప్పింది. పనామా అమెరికాతో ఎలాంటి ఒప్పందమూ చేసుకోలేదని వివరించింది.ముఖ్యంగా పనామా కెనాల్ నిర్వహణ బాధ్యత తమవద్దే ఉంటుందని.. టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, మార్పులు వంటివన్ని తమ పరిధిలోకే వస్తాయని వెల్లడించింది. ఇప్పటి వరకు తాము పనామా కాలువకు సంబంధించిన ఎలాంటి సవరణలు చేయలేదని.. ముఖ్యంగా యూఎస్‌కు ఎలాంటి రాయితీ కల్పించలేదని ప్రకటించింది. దీంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. అసలు అమెరికా ఇలా ఎందుకు చెప్పిందని ఆలోచిస్తున్నారు.ప్రపంచ వాణిజ్యానికి ఎంతో కీలకం అయిన ఈ జల మార్గాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ఎన్నో ఏళ్లుగా కలలు కంటుకున్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడే ఈ విషయాన్ని తెలిపిన అతడు.. మరోసారి అధికారం చేతిలోకి రావడంతో కలను సాధించుకోవాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తం 51 మైళ్లు (82 కిలో మీటర్లు) కల్గిన ఈ పనామా కాలువ అట్లాంటిక్-పసిఫిక్ సముద్రాల మధ్య దూరాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.అయితే ఈవారంలోనే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో లాటిన్ అమెరిగా దేశాల్లో పర్యటించబోతున్నారు. ఈ సందర్భంగానే కెనాల్‌పై చైనా నియంత్రణల్లో తక్షణమే మార్పులు తీసుకు రావాలని ఒత్తిడి చేయబోతున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఆ దేశం చర్యలు తీసుకోకపోతే తామే ఏదో ఒకటి చేయాల్సి ఉంటుందని కూడా అమెరికా భావిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే రూబియో పనామా అధ్యక్షుడు జాస్‌రౌల్‌తోపాటు కాలువ నిర్వాహకుడు రికార్టే వాస్క్వెజ్ మోరేల్స్‌ను కలిశారు.

# ఒకటి కాదు గర్భస్థ శిశువు కడుపులో రెండు పిండాలు



**బుల్దానా-నవభూమి:** మహారాష్ట్రలోని ఓ యువతి కడుపులో ఉన్న బిడ్డ కడుపులో పిండం ఉన్నట్లు గుర్తించిన వైద్యులకు మరో ఆశ్చర్యకర విషయం తెలిసింది. ముఖ్యంగా సదరు మహిళ కడుపులో ఉన్న బిడ్డ కడుపులో ఉంది ఒక పిండం కాదని.. ఏకంగా రెండు పిండాలు ఉన్నట్లు గుర్తించారు. అయితే అవి చాలా చిన్నగా ఉండడంతో స్కానింగ్‌లో బయట పడలేదని తెలిపారు. కానీ తాజాగా సదరు మహిళకు సీసెక్షన్ చేసి బేబీని బయటు తీయగా.. ఆ చిన్నారి కడుపులో రెండు పిండాలు ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ఈక్రమంలోనే కొన్ని గంటల పాటు శ్రమించి మరీ ఆ నవజాత శిశువుకు పలు శస్త్ర చికిత్సలు చేశారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.మహారాష్ట్ర జిల్లా బుల్దానా జిల్లాకు చెందిన 32 ఏళ్ల మహిళ కడుపులో ఉన్న బిడ్డ కడుపులో పిండం ఉన్నట్లు ఇటీవలే వైద్యులు గుర్తించారు. సాధారణ చెకప్‌లో భాగంగా ఆస్పత్రికి వెళ్లిన ఆమెకు వైద్యులు స్కానింగ్ చేయగా.. ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అయితే అప్పటికే మహిళకు 9 నెలలు పడగా.. గతంలో చేసిన ఏ ఒక్క స్కానింగ్‌లోనూ ఆ విషయం బయట పడలేదు. కానీ గర్భస్థ శిశువు కడుపులో పిండం ఉన్నట్లు గుర్తించిన తర్వాత సదరు మహిళకు ప్రత్యేక చికిత్స అందించారు.

అయితే తాజాగా ఆమెకు నెలలు నిండగా.. బుల్దానా ప్రభుత్వాసుపత్రి వైద్యులు మహిళకు సీ సెక్షన్ చేసి డెలివరీ చేశారు. ఈక్రమంలోనే పండంటి బిడ్డ పుట్టగా.. వెంటనే ఆ నవజాత శిశువు కడుపులో ఉన్న పిండాన్ని తొలిగించేందుకు శస్త్ర చికిత్స చేశారు. ముఖ్యంగా డాక్టర్ ఉషా గజ్భియే నేతృత్వంలో మొత్తం ఐదుగురు వైద్యుల బృందం అప్పుడే పుట్టిన బిడ్డకు సర్జరీ చేయగా.. బిడ్డ కడుపులో రెండు పిండాలు ఉన్నట్లు గుర్తించారు. మునుపటి స్కానింగ్‌లో ఒక పిండాన్ని మాత్రమే గుర్తించిన వైద్యులు కడుపులో రెండు పిండాలు ఉండడం చూసి షాక్ అయ్యారు.అయితే బిడ్డ ఆరోగ్యం కోసం రెండు పిండాలను తొలగించారు. ప్రస్తుతం నవజాత శిశువుతో పాటు తల్లి ఆరోగ్యం కూడా బాగుందని వైద్యులు చెబుతున్నారు. కాకపోతే చిన్నారి కోలుకోవడానికి కాస్త సమయం పడుతుందని.. ప్రాణాపాయం ఏమీ లేదని వివరించారు. అలాగే నవజాత శిశువు కడుపులోంచి తొలగించిన పిండాలకు కాళ్లు, చేతులు అభివృద్ధి చెందాయని కాకపోతే వాటికి తలలు మాత్రం లేవని వెల్లడించారు.ఇలా గర్భస్థ శిశువు కడుపులో పిండం ఉండడాన్ని "ఫీటస్ ఇన్ ఫీటు"గా పిలుస్తుండగా.. ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి కేసులు కేవలం 200 మాత్రమే నమోదు అయ్యాయి. అందులో భారత దేశానికి చెందినవి కేవలం 15 నుంచి 20 కేసులే. అయితే కవలలు ఏర్పడే క్రమంలో పలు సమస్యలు ఏర్పడి ఇలాంటి ఘటనలు జరుగుతాయని వైద్యులు చెబుతున్నారు.

## గిరిజన యువతులు నల్లగా, అందవికారంగా ఉంటారు..: ఒడిశా ముఖ్యమంత్రి

**కటక్-నవభూమి:** ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా గిరిజన మహిళల అందం గురించి మాట్లాడుతూ.. వారిని తక్కువ చేశారు. ట్రైబల్ అమ్మాయిలు నల్లగా ఉంటరాని.. అస్సలే అందంగా కనిపించరని చెప్పుకొచ్చారు. అందుకే తాను గిరిజన అమ్మాయిని పెళ్లి చేసుకోలేదని కూడా ప్రజలందరి ముందటే వెల్లడించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలు, ప్రతిపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

గిరిజిన మహిళల రంగు గురించి షాకింగ్ కామెంట్లు చేశారు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ. వాళ్ల రంగు నల్లగా ఉంటుందని.. చూసేందుకు అంద వికారంగా కనిపిస్తారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాను మొదటి నుంచి తెల్లగా ఉన్న అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పిన ఆయన.. అందుకే గిరిజిన మహిళను వివాహం చేసుకోలేదంటూ ప్రజలందరి ముందే వివరించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుండగా.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రాజకీయ నాయకులంతా సీఎంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.ఒడిశాలోని మయూర్‌భంజ్



జిల్లా జరిగిన ఓ ఉత్సవానికి ముఖ్య అతిథిగా వెళ్లారు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ. అక్కడే ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఆయనకు ఆ జిల్లాకు సంబంధం ఎలా ఏర్పడిందో వివరించి మరీ గిరిజిన మహిళల మేని ఛాయపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనకు యుక్త వయసు వచ్చినప్పటి నుంచి తెల్లగా ఉన్న అమ్మాయినే పెళ్లి చేసుకోవాలనే కోరిక ఉండేదని సీఎం మోహన్ చరణ్ మాఝీ వివరించారు.అయితే గిరిజిన అమ్మాయిలు తెల్లగా ఉండరని.. వారి రంగు చాలా నల్లగా ఉంటుందని వెల్లడించారు. చూసేందుకు కూడా వాళ్లు పెద్ద అందంగా ఉండని వ్యాఖ్యానించారు. అందుకే తాను గిరిజిన మహిళలను పెళ్లి చేసుకోవద్దని నిర్ణయించుకున్నానని.. ఈక్రమంలోనే మయూర్‌భంజ్ జిల్లాకు చెందిన ఓ అందమైన, తెల్లటి మేని ఛాయ కల్గిన అమ్మాయిని వివాహం చేసుకున్నట్లు వివరించారు. ఇలా తనకు మయూర్‌భంజ్ జిల్లాతో మంచి అనుబంధం ఏర్పడిందని చెప్పుకొచ్చారు.ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుం డగా.. రాష్ట్ర ప్రజలు, గిరిజనన సంఘాలతో పాటు ఇతర రాజకీయ పార్టీ నాయకులంతా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఎదుటే గిరిజన మహిళల రంగు గురించి, వారి అందాన్ని తక్కువ చేసి మాట్లాడడం చాలా బాధగా అనిపిస్తోందని వివరిస్తున్నారు. ముఖ్య మంత్రి పదవిలో ఉండి.. ఇలా మాట్లాడడం సిగ్గుచేటని చెప్పుకొస్తున్నారు. కావాలనే గిరిజన మహిళలను కించ పరిచేలా మాట్లాడిన ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ.. వెంటనే తన తప్పును గ్రహించి, ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే గిరిజన మహిళలు అందరికీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

## అమెరికాలో కోడిగుడ్ల కొరత.. ఏకంగా లక్ష గుడ్లు దొంగతనం, అసలేం జరుగుతోంది?

**వాషింగ్టన్-నవభూమి:** అమెరికాలో ప్రస్తుతం కోడి గుడ్ల కొరత నెలకొంది. కోడి గుడ్లను కొనుగోలు చేసేందుకు అమెరికన్లు భారీగా ఎగబడుతున్నారు. దీంతో కోడి గుడ్ల ధరలు అక్కడ అమాంతం పెరుగుతున్నాయి. అయితే ఉత్పత్తి తక్కువ కావడం.. డిమాండ్ పెరిగిపోవడంతో.. గుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. మరోవైపు.. బర్డ్ ఫ్లూ కారణంగా గుడ్ల ఉత్పత్తి బాగా తగ్గిపోయిందని అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలోనే గుడ్లు దొంగతనం జరగడం గమనార్హం. ఏకంగా 1 లక్ష గుడ్లను దుండగులు ఎత్తుకెళ్లినట్లు తాజాగా పోలీసులకు ఫిర్యాదు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అమెరికా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కోడి గుడ్ల కొరత నెలకొనగా.. ఇప్పుడు ఏకంగా లక్ష గుడ్లు దొంగతనానికి గురి కావడం సంచలనంగా మారింది.పెన్సిల్వేనియా రాష్ట్రంలోని గ్రీన్‌క్యాసెల్ నగరంలో ఉన్న పీట్ అండ్ గ్యారీస్ ఆర్గానిక్స్ ఎల్‌ఎల్‌సీ సంస్థకు చెందిన లక్ష గుడ్లు మాయం అయ్యాయి. రిటైల్ షాపులకు సరఫరా చేసేందుకు గుడ్లను లారీల్లో లోడ్ చేయగా.. ఆ లోడ్ నుంచి దొంగలు కోడి గుడ్లను ఎత్తుకెళ్లినట్లు సదరు వర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. చోరీ అయిన గుడ్ల విలువ 40 వేల డాలర్లు అని.. అయితే ఇది మన భారత కరెన్సీలో దాదాపు రూ.35 లక్షలు ఉంటుందని తెలుస్తోంది.గత కొన్ని రోజులుగా కోడి గుడ్ల కొరతతో అమెరికావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2 ఏళ్ల క్రితం డజన్ గుడ్లు ఒక డాలర్ అంటే మన కరెన్సీలో రూ.84 ఉండగా.. ఇప్పుడు అదే డజన్ గుడ్ల ధర ఏకంగా 7 డాలర్లు అంటే దాదాపు రూ.590 పలుకుతున్నట్లు చెబుతున్నారు. గుడ్ల కొరత కారణంగానే ఒక్కసారిగా వీటి ధర అమాంతం పెరిగిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఇక అమెరికాలో గుడ్ల ధరలు పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి బర్డ్‌ఫ్లూ కాగా.. మరొకటి పెరుగుతున్న గుడ్ల డిమాండ్. గత 2 ఏళ్లుగా అమెరికాలోని పలు ప్రాంతాల్లో క్రమంగా బర్డ్‌ఫ్లూ ప్రభావం పెరుగుతూ వస్తోంది.

గత దశాబ్దకాలంలోనే ఇంతటి భారీ స్థాయిలో అమెరికా సంయుక్త



## మస్తాన్ సాయికి పాజిటివ్.. వెలుగులోకి సంచలనాలు

మస్తాన్ సాయి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అందులో భాగంగా మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని నార్సింగ్ పోలీసులు కోరారు. ఇందులో లోతైన దర్యాప్తు చేయాలని భావిస్తున్న పోలీసులు.. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. మరికొద్దిసేపట్లో కస్టడీ పిటిషన్‌ను సంబంధించి వాదనలు కొనసాగనున్నాయి. ఇప్పటికే మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో వందలాది వీడియోస్‌ను గుర్తించిన పోలీసులు.. మొబైల్‌ను సీజ్ చేశారు. మస్తాన్ సాయి స్నేహితుడు కాజాను అరెస్ట్ చేసి 41 నోటీసులు జారీ చేశారు. డ్రగ్స్ టెస్ట్‌లోనూ మస్తాన్ సాయికి పాజిటివ్ రిపోర్ట్ వచ్చింది. మస్తాన్ సాయి మొబైల్‌లో వేలాదిమంది అమ్మాయిల కాంటాక్ట్ లిస్ట్ ఉన్నట్లు తెలుస్తోంది. డ్రగ్స్ ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారని పోలీసులు ఆరా తీయనున్నారు. నగ్న వీడియోలు, డ్రగ్స్ వ్యవహారంపై నార్సింగి పోలీసులు విచారణ చేస్తున్నారు.

కాగా.. మస్తాన్ సాయి కొంతమంది యువతులను ట్రాప్ చేసి నగ్న వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ పాల్పడ్డాడని అభియోగాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు పోలీసులు. మరోవైపు మస్తాన్ సాయి డ్రగ్స్ వ్యవహారం కూడా బయటపడింది. వీకెండ్స్‌లో తన ఫ్లాట్‌లో డ్రగ్స్ పార్టీలు చేసేవాడని.. దీనికి సంబంధించిన వీడియోలను కూడా పోలీసులు సేకరించారు. డ్రగ్స్, నగ్న వీడియోలకు సంబంధించి పూర్తి స్థాయిలో నార్సింగ్ పోలీసులు విచారణ జరిపే అవకాశం ఉంది.







## జాన్వీకపూర్ కి మళ్లీ షాక్ ఇచ్చిన యూనిట్!

ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ లో బాలీవుడ్ లో 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ'లో నటిస్తోంది. వీటితో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 16వ చిత్రంలోనూ నటిస్తోంది. అయితే ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారీ' మరోసారి వాయిదా పడింది. . నష్టాలకు సిద్ధమైన అల్లు అరవింద్! అనుకున్న టైమ్ లో షూటింగ్ పూర్తి కాకపోవడంతో వాయిదా వేసారు. ఈ సినిమా ఇంకా 25 రోజులు షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో ఈ సినిమా ఎప్పుడు షూటింగ్ పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై మరోసారి నీలి నీడలు కమ్ముకున్నాయి. అయితే ఈ సినిమా ఇలా వాయిదా పడటం కారణంగా జాన్వీ కి ఇతర సినిమాలతో డేట్లు క్లాష్ అవుతున్నాయట. ముఖ్యంగా రామ్ చరణ్ తో నటిస్తోన్న సినిమా షూటింగ్ కి అంతరాయం ఏర్పడుతుందట. వైజయంతీ మూవీస్ ప్రకటన జాన్వీ కపూర్ 25 రోజుల్లో 15 రోజుల పాటు కంటున్యూగా షూటింగ్ కి హాజరవ్వాల్సి ఉందట. అయితే చరణ్ సినిమాకి కేటాయించిన డేట్లలోనే ఈ 15 రోజులు కూడా క్లాష్ కి వస్తున్నాయట. దీంతో జాన్వీ కపూర్ కి ఏం చేయాలో అర్థం కాని సందిగ్ధంలో పడిందంటున్నారు. ఒకే సమయంలో ముంబై టూ హైదరాబాద్ తిరగడం సాధ్యం పడదు. రెండు సినిమాల షూటింగ్ ఒకే చోట అయితే ఇబ్బంది ఉండదు.పరమ్ సుందరి 'సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి' షూటింగ్ లను ఇప్పటివరకూ అలాగే బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చింది. కానీ రామ్ చరణ్ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుంది కాబట్టి వీలు పడదు. ఈ నేపథ్యంలో డేట్లు క్లాష్ అవ్వకుండా చరణ్ మేకర్స్ నో, హిందీ సినిమా వాళ్లనే సర్దుబాటు చేయమని అడగాల్సిన పరిస్థితి. డిలే కారణంగా వాయిదా వేసారు కాబట్టి ఈ విషయంలో బాలీవుడ్ మేకర్సే వెనక్కి తగ్గాల్సి ఉంటుంది. ఇప్పటికే చరణ్ సినిమాకి సంబంధించి జాన్వీ షెడ్యూల్ ఫిక్స్ అయింది.

## ముందు చూపు ముఖ్యం: ఎగ్ ఫ్రీజింగ్‌పై స్టార్స్



పిల్లల కోసం అండాన్ని దాచుకోవడం.. దీనినే ఎగ్ ఫ్రీజింగ్ అని పిలుస్తున్నారు. యుక్త వయసులో అండాన్ని ఫ్రీజ్ చేయడం ఇప్పుడున్న పరిస్థితుల్లో అత్యవసరం అని వైద్యులు చెబుతున్నారు. దీనిని బట్టి భవిష్యత్‌లో పిల్లల్ని కనే విధానం ఎలా మారబోతోందో అర్థం చేసుకోవాలి. ఉపాసన కొణిదెల ఇటీవల ఓ ఇంటర్వ్యూలో -ఎగ్ ఫ్రీజింగ్- గురించి ప్రస్తావించారు. పిల్లలను కనే విషయంలో మహిళలు తమ ఎంపికలపై నియంత్రణ కలిగి ఉండటం ఎంత ముఖ్యమో ఉపాసన వెల్లడించారు. ఇప్పుడే పిల్లల్ని కనాలనుకోని దంపతులకు ఎగ్ ఫ్రీజింగ్ ఒక ఆప్షన్. ఆధునికతను అనుసరించడం తప్పేమీ కాదని ఉపాసన అన్నారు. భవిష్యత్‌లో పిల్లలను కనాలంటే యుక్తవయసు దశలోనే ఎగ్ ఫ్రీజింగ్ (అండాన్ని దాచి పెట్టడం) చేయాలనే ప్రయత్నం మంచిదని ఇంతకుముందు కథానాయిక మృణాల్ ఠాకూర్ .. మెహ్రీన్ కౌర్ పిర్జాదా వంటి సెలబ్రిటీలు మద్ధతుగా మాట్లాడారు. మాజీ మిస్ ఇండియా ఈషా గుప్తా కూడా తాను అలాంటి జాగ్రత్త తీసుకున్నానని తెలిపారు. గుడ్లను దాచి ఉంచడం (ఫ్రీజింగ్) వల్ల వయస్సుతో సంబంధం లేకుండా పిల్లలు పుట్టవచ్చని ప్రజలకు వివరించి చెప్పారు. ఎగ్ ఫ్రీజింగ్ నిర్ణయం సరైనదేనని పలువురు బ్లాగర్స్ కూడా అభిప్రాయపడుతున్నారు. పిల్లలను కనే విషయంలో ఆలస్యం చేయడం మంచిది కాదని ఉపాసన తన గత ఇంటర్వ్యూలో అభిప్రాయపడ్డారు. మహిళలు తమ శరీర తత్వం భవిష్యత్తు గురించి సమాచారం తెలుసుకోవాలని ఉపాసన అభిప్రాయపడ్డారు. స్త్రీలు సంతానోత్పత్తి ఎంపికల గురించి మరింత బహిరంగంగా మాట్లాడాలని ..కొన్ని నిర్ణయాలలో మహిళలకు మద్దతు ఇవ్వాలని కూడా ఉపాసన అన్నారు. ఎగ్ ఫ్రీజింగ్ అనేది వైద్య పరమైన.. భావోద్వేగాలతో కూడుకున్న నైతిక అంశమని .. జాగ్రత్తగా ఆలోచించాల్సిన ఒక పెద్ద విషయమని కూడా ఉపాసన సూచించారు.

## టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!



టెంపర్ బ్యూటీ మరణ నోరా పుట్టిన రోజు వేడు కల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. అందాల ప్రగ్యా క్లోజప్ షో అదుర్స్ ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహీ తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది. కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్‌లను దక్కించుకుంది. మొరాకో సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్‌లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో చేరువ అయిన నోరా ఫతేహీ టాలీవుడ్‌లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.

## శేఖర్ బాషాకు షాక్.. కేసు నమోదు



నగ్న వీడియోలు, డ్రగ్స్ పార్టీలతో మస్తాన్ సాయి కేసు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న నేపథ్యంలో మరో వివాదం తెరపైకి వచ్చింది. లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో మస్తాన్ సాయి అరెస్ట్ అయి జ్యుడిషియల్ రిమాండ్‌కు వెళ్లారు. అలాగే బిగ్ బాస్ ఫేమ్, ఆర్జే శేఖర్ భాషాపై కూడా లావణ్య ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా.. శేఖర్ బాషాపై నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో మరో కేసు నమోదు అయ్యింది. శేఖర్ బాషాపై కొరియోగ్రాఫర్ షష్టి వర్మ ఫిర్యాదు చేశారు.కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై షష్టి వర్మ గతంలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. జానీ మాస్టర్ కేసులో విచారణ జరుగుతుండగా తన వ్యక్తిగత కాల్ రికార్డు లీక్ చేశాడని షష్టి వర్మ ఫిర్యాదులో పేర్కొంది. తన పరువుకు భంగం వాటిల్లేలా , కొన్ని యూట్యూబ్ ఛానెల్స్‌లో మాట్లాడుతున్నాడని మహిళా కొరియోగ్రాఫర్ క్లంపైట్ చేశారు. ఉద్దేశపూర్వకంగా, దురుద్దేశంతో ప్రైవేటు కాల్ రికార్డులు లీక్ చేశాడని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. శేఖర్ బాషా వ్యక్తిగత మొబైల్‌తో పాటు, అతనితో ఉన్న ఇతర ఎలక్ట్రానిక్ డివైజెస్‌లు సీజ్ చేయాలని బాధితురాలు కోరింది. దీంతో శేఖర్ బాషాపై బీఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 79 ,67, ఐటీ యాక్ట్ 72 కింద పోలీసులు కేసు నమోదు చేశారు.మరోవైపు శేఖర్ బాషాపై లావణ్య ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు పోలీసులు. లావణ్యను ఉద్దేశపూర్వకంగానే డ్రగ్స్ కేసులో ఇరికించాలని ఇటు మస్తాన్ సాయి, శేఖర్ బాషా ప్రయత్నం చేశారంటూ ఓ ఆడియో పోలీసులకు ఇవ్వడంతో శేఖర్ బాషాపై కేసు నమోదు అయ్యింది. ఈలోపే శేఖర్ బాషాపై మరో కేసు కూడా నమోదు చేశారు నార్సింగి పోలీసులు. కొరియోగ్రాఫర్ షష్టి వర్మ ఇచ్చిన ఫిర్యాదుతో శేఖర్ బాషాపై మరో ఎఫ్ఐఆర్‌ను పోలీసులు నమోదు చేశారు. ఆర్జే శేఖర్‌పై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓవైపు డ్రగ్స్ కేసు, నగ్న వీడియోల విచారణ కొనసాగుతున్న సమయంలో ఆ కేసులో శేఖర్ బాషాను నిందితుడిగా చేర్చారు.

నూతన, నటీ, నటులు కావలెను
కోకిల క్రియేషన్స్ బ్యానర్లో నిర్మించబోయే చలనచిత్రంలో నటించుటకు హిరో, హిరోయిన్ పాత్రలకు నూతన నటీనటులు కావలెను.
Kokila Craetions
కోకిల క్రియేషన్స్ లో , ఫోక్ సాంగ్స్ , షార్ట్ ఫిలిమ్స్ వెబ్ సిరీస్‌లో , నటించుట కొరకు నూతన నటీనటులు కావలెను.
MOVIE
ఆసక్తి కలవారు ఈ క్రింది నంబరు మరియు మెయిల్ ఐడి కి మీ యొక్క వివరాలు ఫోటోలు పంపించగలరు. వాట్సప్ నంబరు : 9246919390
మెయిల్ ఐడి : rk.neega@gmail.com

## ఇంగ్లండ్‌ను వణికించిన భారత్.. ఫీల్డింగ్‌తోనే పోయించారు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలో భారత్ తన ఫీల్డింగ్ పవర్ ఏంటో చూపించింది. కుర్రాళ్లు యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా నుంచి సీనియర్లు కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ వరకు అంతా ఫీల్డింగ్‌లో దుమ్మురేపారు. ఒకదశలో 8.5 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 75 పరుగులతో బలంగా కనిపించింది ఇంగ్లండ్. ఆ తర్వాత 2 పరుగుల వ్యవధిలోనే ఏకంగా 3 వికెట్లు కోల్పోయింది బట్లర్ సేన. దీనికి బౌలర్ల కంటే ఫీల్డర్లకే ఎక్కువ క్రెడిట్ దక్కుతుంది. ముఖ్యంగా జైస్వాల్, అయ్యర్ పెట్టిన ఎఫర్ట్‌ను తప్పకుండా మెచ్చుకోవాల్సిందే.హర్షిత్ రాణా వేసిన ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ బెన్ డకెట్ లెగ్ సైడ్ షాట్ కొట్టాడు. అయితే బంతి సరిగ్గా కనెక్ట్ అవకపోవడంతో గాల్లోకి లేచింది బంతి. అయితే బౌండరీకి ఇవతల ఉన్న బంతిని సర్కిల్‌లో నుంచి పరిగెత్తుకుంటూ వెళ్లి డైవ్ చేసి అందుకున్నాడు జైస్వాల్. లెజెండ్ కపిల్ దేవ్ మాదిరిగా బ్యాక్ రన్నింగ్ చేసి అసాధ్యమైన క్యాచ్ పట్టాడు. వెనక్కి పరిగెడుతున్నా బంతి మీద దృష్టి మరల్చలేదు. ఆఖరి వరకు దానిపై ఫోకస్ పెట్టాడు. ఆ తర్వాత అమాంతం పక్షిలా డైవ్ చేసి బంతిని అందుకున్నాడు. కింద పడినా బాల్‌ను మాత్రం వదల్లేదు. మరోవైపు 26 బంతుల్లో 43 పరుగులతో ఊపు మీదున్న సాల్ట్‌ను రనౌట్ చేశాడు అయ్యర్. మూడో రన్ కోసం ప్రయత్నిస్తుండగా బౌండరీ నుంచి బాల్‌ను పట్టుకొని నేరుగా కీపర్‌కు విసిరాడు అయ్యర్. బంతిని అందుకున్న వెంటనే వికెట్లు గిరాటేశాడు రాహుల్. అలా వెంటవెంటనే టాపార్డర్‌ను ఔట్ చేసి ఇంగ్లండ్‌ను ప్రెజర్‌లోకి నెట్టారు భారత ఫీల్డర్లు.

## చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆసీస్‌కు మరో షాక్.. స్టార్ క్రికెటర్ రిటైర్మెంట్



**న్యూఢిల్లీ-నవభూమి:** చాంపియన్స్ ట్రోఫీ కప్పు మీద కన్నేసిన ఆస్ట్రేలియా జట్టుకు టోర్నమెంట్ ఆరంభానికి ముందు వరుస షాకులు తగులుతున్నాయి. గాయంతో ఇబ్బంది పడుతున్న ఆ టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఇంకా కోలుకోలేదు. బౌలింగ్ ప్రాక్టీస్ స్టార్ట్ చేయకపోవడంతో అతడు ఇక మెగా టోర్నీకి దూరమైనట్లేనని.. ఆడటం కష్టమేనని రీసెంట్‌గా కంగారూ కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. ఇంజ్యూరీతో బాధపడుతున్న పేసర్ జోష్ హేజల్‌వుడ్, ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ కూడా టోర్నీలో ఆడరని దాదాపుగా తేలిపోయింది. ఈ సమయంలో ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ ఒకరు రిటైర్మెంట్ నిర్ణయంతో అందర్నీ షాక్‌కు గురిచేశాడు. ఎవరా ఆటగాడు? అనేది ఇప్పుడు చూద్దాం..వన్డే క్రికెట్ నుంచి తప్పుకున్నాడు ఆసీస్ స్టార్ మార్కస్ స్టొయినిస్. వన్డేల నుంచి తప్పుకున్నా.. పొట్టి ఫార్మాట్ మ్యాచులకు మాత్రం అతడు అందుబాటులో ఉంటాడని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ఇక మీదట కేవలం టీ20ల మీదే ఫోకస్ చేయాలనే ఆలోచనతో అతడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, జనవరి 13వ తేదీన క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించిన జట్టులో స్టొయినిస్‌కు చోటు దక్కింది. అయితే నెల తిరగకముందే అతడు రిటైర్ అవుతున్నట్లు ఎందుకు ప్రకటించాడో ఎవరికీ అంతుపట్టడం లేదు. కమిన్స్, హేజల్‌వుడ్, మార్ష్ గాయాల వల్ల దూరమైతే.. ఇప్పుడు స్టొయినిస్ రిటైర్మెంట్‌తో కంగారూల చాంపియన్స్ ట్రోఫీ ఆశలు మరింత సన్నగిల్లాయి. ఆ జట్టు లీగ్ దశ దాటడం కూడా కష్టమేననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



## ఒకే మ్యాచ్‌తో ఇద్దరు కుర్రాళ్ల డెబ్యూ..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టుల్లో సారథ్యం విషయంలో కాస్త ఇబ్బంది పడినా.. లిమిటెడ్ ఓవర్స్ క్రికెట్‌లో మాత్రం అదుర్స్ అనే చెప్పాలి. మ్యాచ్ కండీషన్స్, సిచ్యువేషన్స్‌ను బట్టి ఎప్పటికప్పుడు వ్యూహాలు మారుస్తూ అపోజిషన్ టీమ్స్‌ను పోయిస్తుంటాడు. ప్రత్యర్థులకు ఊహించని విధంగా నాకౌట్ పంచ్‌లు ఇస్తుంటాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్ తొలి మ్యాచ్‌లో అతడు అలాంటి నిర్ణయమే తీసుకున్నాడు. మొదటి వన్డేలోనే ఇద్దరు కొత్త కుర్రాళ్లకు డెబ్యూ చాన్స్ ఇచ్చాడు. ఆ యంగ్‌స్టర్స్ కూడా అదిరిపోయే పెర్ఫార్మెన్స్‌తో హిట్‌మ్యాన్ తమ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నారు. మరి.. ఆ డెబ్యూ ప్లేయర్స్ ఎవరో ఇప్పుడు చూద్దాం.. నాగ్‌పూర్ వన్డేలో యువ పేసర్ హర్షిత్ రాణా, యంగ్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ డెబ్యూ ఇచ్చారు. ఫామ్‌లో ఉన్న అర్ష్‌దీప్ సింగ్‌కు బదులు హర్షిత్‌ను టీమ్‌లోకి తీసుకున్నాడు రోహిత్. పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా గాయంతో చాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యే అవకాశాలు బలంగా ఉన్నాయనే వార్తల నేపథ్యంలో హర్షిత్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఈ సిరీస్‌లో బాగా ఆడితే బుమ్రా స్థానంలో చాంపియన్స్ ట్రోఫీకి అతడ్ని రీప్లేస్ చేయాలనే ఆలోచనతోనే రోహిత్ ఈ ప్లాన్ వేశాడని తెలుస్తోంది. మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మోకాలి నొప్పితో ఇబ్బంది పడుతుండటంతో అతడి స్థానంలో జైస్వాల్‌ను ఆడిస్తున్నాడు రోహిత్.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**